
0933520440
09305978486
09794359502
PRAYAG TEERTH PUROHIT
KRISHNA SHASTRI
AND HIS SON
ORGD : BY BHAIYAN SHASTRI (BABU GARU)
32, Daragani Near Police station PRAYAGARAJ.
GANGARAM PRABHAULALJI & SONS



VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్

RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 223 విశాఖపట్నం, 17 జూన్ 2023 శనివారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00



Sugar Free
Fitearly
రెండుపూటలా సేవించండి.
శక్తివంతంగా జీవించండి.
వివరములకు
8247526179
డీలర్లు కావలెను.


## కాలనీలు కాదు- ఊళ్లే నిర్మిస్తున్నాం



**విజయవాడ, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర సర్కార్ నిర్మిస్తోంది జగనన్న కాలనీలు కాదని.. ఏకంగా ఊర్లు కడుతున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉద్ఘాటించారు. గుడివాడలో టిడ్కో ఇళ్ల ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన లబ్ధిదారులు, ఏపీ ప్రజానీకాన్ని ఉద్దేశించి ప్రసంగించారు.

అధికారంలోకి వస్తే ఉచితంగా టిక్కడో ఇళ్లు కట్టిస్తామన్న హామీని నెరవేర్చాం. ప్రతీ లబ్ధిదారునికి రూ. 7 లక్షల ఆస్తిని ఉచితంగా ఇచ్చాం. అక్కచెల్లెమ్మల చేతిలో రూ. 6 నుంచి 15 లక్షల దాకా ఆస్తి పెట్టాం. పేదలకు 300 అడుగుల టిడ్కో ఇళ్లు ఉచితంగా లబ్ధిదారులకు ఒక్క రూపాయితో ఇస్తామని చెప్పాం. లేవుట్ 257 ఎకరాల స్థలం సేకరించి ఒక పక్కన టిడ్కో ఇళ్లు, మరోపక్క ఇళ్ల స్థలాలు ఇచ్చి నిర్మాణం చేస్తున్నాం. వీటన్నింటి మధ్య ఈరోజు కొత్త గుడివాడ నగరం కనిపిస్తోంది.

గుడివాడలో మొత్తంగా 13,145 మంది అక్కచెల్లెమ్మలకు ఇళ్ల

(మిగతా 2లో)

## నిషేధిత ప్లాస్టిక్ కలిగి ఉంటే భారీ స్థాయిలో అపరాధ రుసుం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగర పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణలో భాగంగా విశాఖ నగరంలో నిషేధిత ప్లాస్టిక్ ను విక్రయించిన, వినియోగించిన భారీ స్థాయిలో అపరాధ రుసుం వసూలు చేయడంతో పాటు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జివిఎంసి కమిషనర్ సి.ఎం. సాయికాంత్ వర్మ హెచ్చరించారు. నగరంలో ప్లాస్టిక్ నిర్మూలన కొరకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ప్రతి దుకాణాలను తనిఖీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా గురువారం నగరంలో ఉన్నతాధికారులతో కూడిన స్పెషల్ స్క్వాడ్ లను ఏర్పాటు చేసి 6819 దుకాణాల నుండి సుమారు 1000 కేజీల నిషేధిత ప్లాస్టిక్‌తో

(మిగతా 2లో)

## నిర్మాణ రంగంలో విశాఖదే ప్రథమ స్థానం

### బాయ్ కాంటెక్ ఎక్స్‌పో 2023 ప్రారంభోత్సవం

















**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలో నిర్మాణ రంగానికి ఊతమిచ్చేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని గుడివాడ పరిశ్రమల శాఖ మంత్రి అమర్ నాథ్ అన్నారు. బిల్డర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విశాఖపట్నం చాప్టర్ ఆధ్వర్యంలో స్థానిక గాదిరాజ్ ప్యాలెస్ లో ఏర్పాటు చేసిన కంటక్ ఎక్స్‌పో-2023ను మంత్రి అమర్ నాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కోవిడ్ అనంతర నిర్మాణాలు శరవేగంగా జరుగుతున్నాయని, అందుకు అనుగుణంగా ఆధునిక సాంకేతికతను నేర్పించాల్సిన అవసరం ఉందన్నారు. విశాఖపట్నం 8వ అతిపెద్ద నగరం, జనాభాలో 10వ అతిపెద్ద నగరం, దేశంలో 9వ ధనిక నగరం అని అమర్‌నాథ్ అన్నారు.

ఈ నగరాన్ని మహానగరంగా

(మిగతా 2లో)

## 23వ తేది నుంచి "జగనన్న సురక్ష"



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజా సంక్షేమానికే ప్రాధాన్యతనిచ్చే రాష్ట్ర ప్రభుత్వం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని మరింత పటిష్ఠంగా అమలు చేసేందుకు సరికొత్త కార్యక్రమం "జగనన్న సురక్ష" కు శ్రీకారం చుట్టనుందని జిల్లా కలెక్టర్ డా.ఎ.మల్లిఖార్జున తెలిపారు. శుక్రవారం సాయంత్రం మండల తహసీల్దార్లు, ఎంపిడిఓ లు, జోనల్ కమీషనర్లతో కలిసి జగనన్న సురక్ష కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను సంతృప్తి స్థాయిలో పరిష్కరించడం, అర్హులెవరూ మిగిలిపోకుండా పథకాలను అందించడమే లక్ష్యంగా ఈ నెల 23వ తేదీ నుంచి జులై 23 వరకు జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం తొలిదశలో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలోని సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, వాలంటీర్లు, ప్రతి ఇంటికీ వెళ్లి జగనన్న సురక్ష గురించి వివరించాలన్నారు. మండల స్థాయిలో ఎంపిడిఓ, తహశీల్దార్ ఒక బృందం గా ఏర్పడి గ్రామాల్లో ప్రతి ఇంటికి వెళ్లాలన్నారు. అదే విధంగా పట్టణ ప్రాంతాల్లో మున్సిపల్ కమిషనర్, జోనల్ కమీషనర్లు ఒక బృందం గా ఏర్పడి వార్డుల్లో పర్యటించాలని, బృందం సందర్శించే గ్రామాన్ని ముందుగానే గ్రామస్తులకు తెలిపి సిద్ధంగా ఉంచాలన్నారు. ప్రతి ఇంటినీ సందర్శించి ఆ ఇంటికి సంబంధించి జనన, మరణ , కుల, వివాహ దృవపత్రాలు నుంచి ప్రభుత్వ పథకాలను పొందడం దాకా ఏమైనా సమస్యలున్నాయా అని నిశితంగా పరిశీలించి , ఆ వివరాలను నమోదు చేసుకోవాలన్నారు. నిర్దేశిత తేదిల్లో మండల స్థాయి అధికారులు ఆయా గ్రామాల్లో సచివాలయాలను సందర్శించి అర్హులుగా గుర్తించిన వారిని సచివాలయాల వద్దకు ఆహ్వానించి వారికి అవసరమైన సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లు అదే రోజు అందజేయాలన్నారు. ప్రతి రోజు ప్రక్రియను గ్రామ, వార్డు సచివాలయాల పోర్టల్ లో అప్లోడ్ చేయాలన్నారు. జగనన్న సురక్ష ద్వారా అర్హులుగా గుర్తించిన వారికి ఆగష్టు 1వ తేదిన లబ్ధి చేకూరేలా చర్యలు చేపట్టాలన్నారు. రేపటి నుంచి సచివాలయాల సిబ్బందికి ఈ కార్యక్రమంపై శిక్షణ తరగతులు నిర్వహించాలని అధికారులకు ఆదేశించారు.

(మిగతా 2లో)

## స్టీల్‌ప్లాంట్‌లో విస్తృతంగా బొప్పాయి పంటలు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** శుక్రవారం టౌన్‌షిప్ ప్రాంతాలలో 4 ఎకరాల స్థలంలో ఉన్న పండ్ల చెట్ల అంతర స్థలంలో (పెద్ద చెట్ల మధ్య స్థలం లో ) అగ్రో ఫారెస్ట్రీ డిపార్ట్‌మెంట్ ద్వారా 2వ దశ బొప్పాయి ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా 1500 బొప్పాయి మొక్కలు నాటడం జరిగింది.

మొత్తమ్మీద, ఆర్ఐఎన్ఎల్‌లో ఇప్పటిదాకా బొప్పాయి ప్లాంటేషన్ డ్రైవ్‌లో భాగంగా ఆర్ఐఎన్ఎల్ అగ్రో ఫారెస్ట్రీ డిపార్ట్‌మెంట్ ద్వారా 2500 బొప్పాయి మొక్కలను నాటడం పూర్తి చేసింది.

నేటి 2వ దశ ప్రారంభ ఫలాలను ఇచ్చే థాయ్ బొప్పాయి తోటల పెంపకానికి శ్రీ వై చంద్రశేఖర్ జిఎం (టౌన్ అడ్మినిస్ట్రేషన్ & కాంట్రాక్ట్‌లు) నాయకత్వం వహించారు. శ్రీ చంద్రశేఖర్ టౌన్ అడ్మినిస్ట్రేషన్ శాఖలోని అగ్రో-ఫారెస్ట్రీ విభాగానికి చెందిన సీనియర్ అధికారులు, కార్మికులతో తో కలిసి బొప్పాయి మొక్కలను నాటారు. ఈ ప్రత్యేక థాయ్ రకం బొప్పాయి తో త్వరగా 4-5 నెలల కాలంలోనే టీచరుగా పండ్లు కాస్తాయి.

ఆదాయ ఉత్పత్తికి చూపిన చొరవకు మరియు ఆర్ఐఎన్ఎల్‌లో పచ్చదనాన్ని కాపాడుతూ ఖాళీగా ఉన్న భూమిని సద్వినియోగం చేసుకున్నందుకు ఆర్ఐఎన్ఎల్ అగ్రో-ఫారెస్ట్రీ విభాగ సభ్యులందరినీ శ్రీ చంద్రశేఖర్ , జిఎం (టౌన్ అడ్మినిస్ట్రేషన్ & కాంట్రాక్ట్స్ ) ప్రత్యేకంగా అభినందించారు.

## వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ మరింతగా విస్తృతం



**విజయనగరం:** వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థను పటిష్ట పరిచి, దానిని విస్తృతం చేయడం ద్వారా రైతులకు మేలు కల్గించడానికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన రెడ్డి కృషి చేస్తున్నారని, రాష్ట్ర విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. ఈ సదుపాయాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మెరకముడిదాం మండలం భైరిపురం గ్రామంలో కొత్తగా రూ.25లక్షలతో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయాన్ని, మంత్రి బొత్స సత్యనారాయణ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వ్యవసాయ రంగం అభివృద్ధి కోసం, రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం ఎన్నో చర్యలు చేపట్టిందన్నారు. ఒకవైపు వ్యవసాయ మార్కెట్ కమిటీలను పటిష్ఠం చేస్తూనే, మరోవైపు గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతు ముంగిటకే అన్ని సదుపాయాలను అందుబాటులోకి తెచ్చిందని చెప్పారు. దళారుల వ్యవస్థను నిర్మూలించి, వ్యవసాయ మార్కెట్ కమిటీలను విస్తృతం చేయడం ద్వారా రైతు కష్టానికి తగి ప్రతిఫలాన్ని అందించడం ప్రభుత్వ ఉద్దేశ్యమని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో ఈ ప్రాంతంలో సాగునీటి సౌకర్యాలు మెరుగుపడ్డాయని, ఫలితంగా రైతులు ఉద్యాన సాగు బదులు ఆహార పంటలను పండిస్తున్నారని చెప్పారు. ఏ పంట పండించినా రైతుకు తగిన గిట్టుబాటు ధరను అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన

(మిగతా 2లో)

## యోగా దినోత్సవ సెమినార్ ప్రారంభించిన ఏయూ వీసీ

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** యోగా తత్వాన్ని విస్తృత స్థాయిలో ప్రచారం చేయాలని ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. శుక్రవారం ఉదయం బీచ్‌రోడ్డులోని ఏయూ యోగా విలేజ్‌లో అంతర్జాతీయ యోగా దినోత్సవాలలో భాగంగా యోగా కాన్షియస్‌నెస్ ఫర్ యూనివర్సల్ వెల్‌నెస్ అంశంపై నిర్వహిస్తున్న జాతీయ సదస్సును ఆయన ప్రారంభించారు. అనంతరం సదస్సునుద్దేశించి మాట్లాడుతూ ప్రపంచానికి యోగ సంపదను అందించిన ఘనత భారత దేశానిదేనన్నారు. ప్రపంచ వ్యాప్తంగా వందలాది దేశాలు యోగాను ఆచరిస్తూ, ప్రోత్సహిస్తూ ముందుకు సాగుతున్నాయన్నారు. శరీరం, మనస్సు, మేధస్సు సక్రమంగా వినియోగిస్తే విజయం సాధించడం సులభమవుతుందన్నారు. అంతర్గతంగా మనం ఎవరు అని తెలుసుకోవడానికి యోగ ఒక సాధనంగా నిలుస్తుందన్నారు. యోగ విధానాలను సాధన చేయడం వలన అత్మర్ముఖంగా మన గురించి మనం తెలుసుకోవగలమన్నారు. సంతోషం మనలోనే ఉంటుందన్నారు. యోగ సంస్కృతిని ఉత్తరాంధ్రలో వ్యాప్తిచేస్తామన్నారు. దీనిలో భాగంగా రానున్న కాలంలో ఏయూకు అనుబంధంగా పనిచేసే వంద కేంద్రాలను అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాలలో సైతం యోగా కేంద్రాలను ప్రారంభించే విధంగా ప్రోత్సహిస్తామన్నారు. ఏయూకు అనుబంధంగా పనిచేసే ఉపకేంద్రాలను మరింత బలోపేతం చేయడం జరుగుతుందన్నారు.



ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ.నరసింహా రావు మాట్లాడుతూ మనల్ని సంస్కరించే ప్రక్రియగా యోగా నిలుస్తుందన్నారు. మనకి మార్గనిర్దేశకులుగా గురువులు నిలుస్తారన్నారు. రుషులు ఆచరించిన యోగ ప్రక్రియలు నేడు అందరికీ అందుబాటులోకి వచ్చాయన్నారు. రోగ రహిత జీవనం గడపడానికి యోగా ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తుందన్నారు.

యోగా కేంద్రం సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్ భానుకుమార్ మాట్లాడుతూ నిత్య జీవితంలో యోగ ఒక భాగం కావాలన్నారు. వసుదైక కుటుంబకం అనే భావనతో యోగా వ్యాప్తి చేయడం జరుగుతోందన్నారు. నిష్ణాతులైన యోగ సాధకుల ప్రసంగాలు సదస్సులో ఏర్పాటు చేసామన్నారు.

యోగా కేంద్రం విభాగాధిపతి ఆచార్య కె.రమేష్ బాబు మాట్లాడుతూ సదస్సులో బ్లెండెడ్ విధానంలో నిర్వహిస్తున్నామన్నారు. సదస్సులో నిష్ణాతులైన యోగ సాధనకులు, నిపుణులు 16 మంది విశిష్ట ప్రసంగాలు అందిస్తారన్నారు. సదస్సుకు 490 మంది రిజిస్ట్రర్ చేసుకున్నారన్నారు.

అనంతరం రామకృష్ణమిషన్ కార్యదర్శి స్వామి స్వసంవేదానంద స్వామి యోగ చైతన్యంపై, సిద్ధయోగి డాక్టర్ అంతర్ముఖానంద అంతర్ముఖ ప్రాణాయామం అంశంపై ప్రసంగించారు. కార్యక్రమంలో ఆచార్య చిట్టూరి శ్రావణి, కృష్ణయ్య, గురునాథ్, డాక్టర్ తులసి రావు, విభాగ విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలకార్మికులచే గాజులు తయారీ



**జైపూర్:** చదువు నేర్పించి, ఉద్యోగం కూడా ఇప్పిస్తామని మాయమాటలు చెప్పి, నగరానికి తీసుకొచ్చిన చిన్నారులతో బలవంతంగా పని చేయించుకుంటున్న ఓ వ్యక్తి నిర్వాకం బయటపడింది. బిహార్‌కు చెందిన 22 మంది చిన్నారులను ఓ ఇరుకు గదిలో పెట్టి వారితో దాదాపు రోజుకు దాదాపు 18 గంటలపాటు గాజులు తయారు చేయిస్తున్నట్లు తేలింది. అనారోగ్యంతో పని చేయలేకపోతే.. యజమాని శారీరకంగా హింసించేవాడని బాధితులు చెబుతున్నారు. ఈ ఘటన జైపుర్‌లోని భట్టా బస్తీ ప్రాంతంలో జరిగింది. స్థానికులు అందించిన సమాచారంతో రాజస్థాన్ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ, నయ సవేరా అనే ఎన్జీవో సంఘం సభ్యులు జూన్ 11న ఆ చిన్నారులను రక్షించారు. ఆ యూనిట్‌లో మొత్తం 26 మంది ఉండగా.. అందులో 22 మంది మైనర్లే. వారు కూడా ఏడేళ్ల నుంచి 11 ఏళ్లలోపు వారే కావడం గమనార్హం.

పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. 'గుడ్డు' అనే వ్యక్తి భట్టా భస్తీ ప్రాంతంలో గాజుల తయారీ యూనిట్‌ను నడుపుతున్నాడు. అందులో పని చేసేందుకు మనుషులు అవసరం కావడంతో.. బిహార్‌కు చెందిన కొందరు పేద తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి వారి పిల్లలను పనికి కుదుర్చుకున్నాడు. వాళ్లకు చదువు చెప్పిస్తానని, ఉద్యోగం ఇప్పిస్తానని నమ్మించాడు. దీంతో కొందరు తమ పిల్లల్ని అతడి వెంట పంపించారు. యూనిట్‌లో కొందరు గత రెండుమూడు నెలలుగా పని చేస్తుండగా.. మరికొందరు 15 రోజుల క్రితం వచ్చినట్లు తెలుస్తోంది. వెల్ఫేర్ కమిటీ సభ్యులు వచ్చారన్న విషయం తెలుసుకొని 'గుడ్డు' అక్కడి నుంచి పారిపోయాడు. అతడి కోసం పోలీసులు ప్రస్తుతం గాలిస్తున్నారు.

అక్కడి నుంచి బయటపడిన అనంతరం 11 ఏళ్ల బాలుడు తాము అనుభవించిన కష్టాలను మీడియాకు తెలిపాడు. " ఏమైనా ఫిర్యాదు చేసినా కొట్టేవాడు. ఆరోగ్యం బాగోలేక పని చేయకపోయినా హింసించేవాడు. నెలలో రెండుసార్లు మాత్రమే మా తల్లిదండ్రులతో మాట్లాడించేవాడు. అది కూడా ఫోన్ స్పీకర్ ఆన్‌లో ఉన్నప్పుడే. ఇక్కడ ఏం జరిగినా ఎట్టిపరిస్థితుల్లోనూ తల్లిదండ్రులకు చెప్పొద్దని హెచ్చరించేవాడు. ఒకసారి కడుపులో ఇబ్బందిగా ఉందని మా అమ్మకు చెప్తే.. నన్ను తీవ్రంగా కొట్టాడు'' అని ఆవేదన వ్యక్తం చేశాడు. తల్లిదండ్రుల పేదరికమే పిల్లల్ని ఈ స్థితికి తీసుకొస్తోందని నయసవేరా ఎన్జీవో సంస్థకు చెందిన అఖిలేశ్ మహేశ్వరి అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులకు మాయమాటలు చెప్పి, చదువు నేర్పిస్తామని ఆశ కల్పించి, వారికి ఎంతో కొంత ముట్టజెప్పి వారిని పనిలో పెట్టుకుంటున్నారని అన్నారు. ఈ చిన్నారులను బిహార్ సాంఘిక సంక్షేమ బోర్డు అధికారులకు అప్పగిస్తామని, అక్కడి నుంచి చైల్డ్ వెల్ఫేర్ కమిటీ అధికారుల సమక్షంలో తల్లిదండ్రుల వద్దకు చేరుస్తామని చెప్పారు.

# కార్యకర్తల్లో అసంతృప్తి సహజం

**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** కార్యకర్తల్లో కొందరికి అసంతృప్తి సహజమని వారు ఏమాత్రం నిరాశ చెందవద్దని కష్టించే ప్రతి ఒక్కరికి పదవులు వస్తాయని కాకినాడ సిటీ ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి భరోసా కల్పించారు. శుక్రవారం కాకినాడలోని డి. కన్వెన్షన్ హాలులో కాకినాడ మార్కెటింగ్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమం జరిగింది. ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో చైర్మన్ గా పసుపులేటి వెంకటలక్ష్మి, వైస్ చైర్మన్గా దోని చిట్టిబాబు సభ్యులుగా మాకిరెడ్డి పద్మావతి, గంధం, మంగాదేవి, పోతాప్రగడ వెంకట రవి కుమార్, మోన సూర్యకుమారి, పాలెపు రవికుమార్, మద్దాల సుగుణ మూర్తి, సింహాద్రి కృష్ణకుమారి, ఉంగరాల వెంకటేశ్వరరావు, శంక అనసూయ, కొట్టాల శివప్రసాదులతో మార్కెటింగ్ సూపర్వైజర్ వి యోజన దేవి ప్రమాణ స్వీకారం చేయించారు.

ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ కాకినాడ నగరంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టానని అయినా ఏదో మూలన కార్యకర్తలు, నాయకులలో అసంతృప్తి ఉందన్నారు. ఆయా డివిజన్లో ఉన్న నాయకులు తన వద్దకు వచ్చి ఇళ్ల పట్టాలు కావాలని అడుగుతున్నారని అది చేస్తే వారికి వ్యతిరేకత అవుతానని అందుకే తాను ఇంటి పట్టాలు ఇచ్చేందుకు వెనకడుగు వేస్తున్నట్లు చెప్పారు కార్యకర్తలు, నాయకుల చేయాల్సిన పనులను తన వద్దకు తీసుకురావాలని తాను ఆ పని చేసి వారికి తాను పరోక్షంగా మేలు చేస్తానని చెప్పారు. వ్యక్తిగతంగా, ఆర్థికపరమైన అవసరాలు ఉంటే తనను కలిస్తే వారికి తగు విదంగా న్యాయం చేస్తారని, ఈ విషయాన్ని మరెవరి దగ్గర కూడా చెప్పనని ద్వారంపూడి సభలో భరోసా కల్పించారు. ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ద్వారంపూడి వివిధ ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొని సుమారు రెండున్నర గంటల ఆలస్యంగా వచ్చారు. దీనితో తీవ్ర నిరాశకు లోనయిన కార్యకర్తలు ద్వారంపూడి చేసిన ప్రసంగాన్ని విని ఉత్తేజులయ్యారు.వైకాపా పార్టీలోనూ, ప్రభుత్వంలోని కష్టపడి పనిచేసిన కుటుంబాల వారి అధిక ప్రాధాన్యత ఉంటుందని చెప్పారు. అలాగే త్వరలో అందరికీ ఇళ్ల పట్టాలు ఇస్తానని 2024 ఎన్నికల్లో తిరిగి వైకాపా ప్రభుత్వాన్ని గెలిపించాలంటూ కోరారు. త్వరలో కార్యకర్తల సమావేశం నిర్వహించి వారి సమస్యలు విని వాటి పరిష్కారానికి తగు సలహాలు సూచనలు చేస్తానని చెప్పారు. 2029 ఎన్నికలలో పని చేయడానికి టీం సభ్యులను ఏర్పాటు చేశామని వారందరూ కష్టపడి వైకాపా పార్టీని, జగన్ను గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. ఇటీవల ఓ సర్వే సంస్థ కాకినాడ సిటీపై ప్రజల నుండి సర్వే చేపట్టిందని వాటిలో 54% అనుకూలంగా ఉందని చెప్పారు. టిడిపి, జనసేన రెండు కలిస్తే 62% ఓటింగ్ శాతం సాధిస్తుందని ఆ సర్వే చెప్పినట్టు చెప్పారు. కేవలం వైకాపా మిగిలిన ఆ పార్టీల మధ్య 4శాతం ఓట్ల లోపే సర్వే తేడా వచ్చిందని ఇది మనమంతా కలిసి ఉమ్మడిగా కష్టపడితే ఆ శాతాన్ని అధిగమించొచ్చని ద్వారంపూడి అన్నారు.కమిటీ పాలకవర్గం కష్టం చెప్పండి ద్వారంపూడి ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కాకినాడ సిటీ వైకాపా అధ్యక్షురాలు సుంకర శివప్రసన్న, కౌడా చైర్పర్సన్ రాగిరెడ్డి చంద్రకళ దీప్తి, వైకాపా కాకినాడ జిల్లా అధ్యక్షురాలు వర్ధినీడి సుజాత నాయకులు బెండ విష్ణుమూర్తి, అల్లు రాజబాబు, ఇనుకొండ పట్టాభి రామయ్య, రాపూరి వెంకటేశ్వరరావులు పాల్గొన్నారు.



# తిరుపతి గోవిందరాజస్వామి ఆలయ సమీపంలో భారీ అగ్నిప్రమాదం

తిరుపతిలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. తిరుపతి లోని శ్రీ గోవిందరాజు స్వామి ఆలయ సన్నిధి వీధిలో భారీ అగ్నిప్రమాదం చోటు చేసుకుంది. గోవిందరాజస్వామి ఆలయానికి దగ్గరగా ఉన్న లావణ్య ఫొటో ఫ్రేమ్ షాప్ లో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో మంటలు భారీ ఎత్తున ఎగిసి పడుతున్నాయి.

ఆలయానికి వెళ్ళే సన్నిధి వీధిలో ఇరువైపులా దుకాణాలు ఉన్నాయి. అయితే మొదట భవనంలోని లావణ్య ఫొటో ఫ్రేమ్ దుకాణంలో ఫొటో ల్యామినేషన్ మరియు దేవుళ్ళ పటాలన్నీ తయారు చేస్తుంటారు. ఈ దుకాణంలో అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక దుకాణదారులు మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసినప్పటికీ భారీగా మంటలు ఎగసిపడటంతో అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు.

వెంటనే సంఘటన స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మూడు ఫైర్ ఇంజన్లతో మంటలు అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఎండాకాలం కావడంతో భారీగా మంటలు ఎగసిపడి పక్కన ఉన్న దుకాణాల్లో కూడా ఈ మంటలు వ్యాపించాయి. ఒకపక్క విపరీతంగా ఉష్ణోగ్రతలు ఉండడం, మరోపక్క అగ్ని ప్రమాదం వల్ల వస్తున్న మంటలకు ఫైర్ సిబ్బందికి కూడా మంటలు ఆర్పడం కష్టంగా మారింది.

అయినప్పటికీ ఫైర్ సిబ్బంది మంటలను అదుపు చేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇక భారీగా ఎగిసిపడుతున్న మంటలను చూసి భక్తులు భయంతో పరుగులు తీశారు. దీంతో అధికారులు, పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది గోవిందరాజస్వామివారి మాడవీధుల్లోకి రాకపోకలను నిలిపివేశారు. అగ్ని ప్రమాదం జరిగిన చోట గోవిందరాజ స్వామి వారి రథం ఉంది. నిత్యం రద్దీగా ఉండే ఈ ప్రాంతంలో అధికంగా జరగడంతో మంటలు ఇళ్ళ వైపు కూడా వ్యాపిస్తున్న క్రమంలో స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. మరోవైపు భవనం ముందు ఉన్న ద్విచక్రవాహనాలు పూర్తిగా దగ్ధమయ్యాయి. మంటలు చెలరేగడంతో ఫొటో ఫ్రేమ్ వర్క్ దుకాణంలో పనిచేస్తున్న సిబ్బంది బయటకు పరుగులు తీశారు.

# రథయాత్రకు ప్రత్యేక రైళ్లు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఈనెల 20వ తేదీన పూరీలో జరుగనున్న జగన్నాథ రథయాత్ర సందర్భంగా విశాఖపట్నం-పూరీ నడుమ ప్రత్యేక రైళ్లు నడపనున్నట్లు పౌరసంబంధాల అధికారి తెలిపారు. జూన్ 19 మరియు 27వ తేదీలలో మధ్యాహ్నం 2.30 గంటలకు ఈ రైళ్లు బయల్దేరి అర్ధరాత్రి 1.15 నిమిషాలకు పూరీ చేరుకుంటాయి.

తిరుగు ప్రయాణంలో ఈ రైళ్లు జూన్ 20 మరియు 28 తేదీలలో రాత్రి 10.55 నిమిషాలకు పూరీలో బయల్దేరి మర్నాడు ఉదయం 7.30 నిమిషాలకు విశాఖ చేరుకుంటాయి. అలాగే జగదల్‌పూర్ నుండి కూడా జూన్ 19, 28 తేదీలలో ప్రత్యేక రైళ్లు పూరీకి నడుస్తాయి.

# (మొదటి పేజీ తరువాయిలు)

## కాలనీలు కాదు- ఊళ్లే నిర్మిస్తున్నాం

పట్టాలిచ్చాం. 8,912 టిడ్కో ఇళ్లతో కలిపి 16,240 ఇళ్లు, కుటుంబాలు నివాసం ఉండబోతున్నాయి. 16,240 కుటుంబాలు.. ఇంటికి కనీసం ముగ్గురు వేసుకున్నా 40 వేల పైచిలుకు జనాభా ఇక్కడే కాలనీలో నివాసం ఉండబోతోంది. రూ. 800 కోట్ల రూపాయలతో 8,912 ఇళ్లు ఈరోజు కట్టడమే కాకుండా కట్టిన ఇళ్లను నా అక్కచెల్లెమ్మలకు ఇచ్చే కార్యక్రమం జరుగుతోంది. 178 ఎకరాల్లో 7,728 ఇళ్ల స్థలాలను, ఇళ్లులేని నా నిరుపేద అక్కచెల్లెమ్మలకు ఇళ్లస్థలాలు కూడా ఇచ్చాం.

ప్రతి లబ్ధిదారుకి 1.1 సెంటు ఇచ్చాం. 7 లక్షల రూపాయలు అక్కచెల్లెమ్మల చేతిలో పెట్టడం జరిగింది. జూలై 8వ తేదీన 8,859 ఇళ్ల పట్టాలకు అదనంగా మరో 4,200 ఇళ్లు కూడా మంజూరు చేస్తున్నాం. ప్రతి పేద కుటుంబం కూడా బాగుపడాలనే బాధ్యతతో అడుగులు వేస్తున్నాం. ఇదే గుడివాడకు ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడిచిన అల్లుడు ఉన్నాడు. తన 14 ఏళ్ల పాలనలో ఇక్కడి పేదలకు కనీసం ఒక్కరికంటే ఒక్కరికి కూడా ఇళ్ల పట్టాలిచ్చిన దాఖలాలు లేవు. ఒక్క పేదవాడికి కూడా ఒక సెంటు ఇచ్చిన దాఖలాలు లేవు. బాబు పాలనకు భిన్నంగా పేదల ప్రభుత్వంగా ఈ ఇళ్ల నిర్మాణ కార్యక్రమానికి చిత్తశుద్ధితో అడుగులు వేస్తున్నాం. అక్కచెల్లెమ్మల పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా 30,60,000 ఇళ్లపట్టాలివ్వడం జరిగింది. ఇప్పటికే 21 లక్షల ఇళ్లు నిర్మాణంలో ఉన్నాయి. మనం నిర్మిస్తున్న జగనన్న కాలనీలు 17,000.. ఇప్పటికే పూర్తయిన ఇళ్లు 5,52,000.

అక్కచెల్లెమ్మల పేరుతో ఇచ్చిన ఒక్కో ఇంటి విలువ కనీసం రూ.2.5 లక్షల నుంచి రూ.10 లక్షల దాకా ఉంటుంది. మనం ఇచ్చిన ఇళ్ల స్థలాల విలువ 30,60,000 ఇళ్ల పట్టాల మీద 75,000 కోట్ల రూపాయల ఆస్తులు అక్కచెల్లెమ్మలకు అందజేస్తున్నాం. ఒక్కో ఇంటిని 2.70 లక్షలతో ఇంటిని కడుతున్నాం. డ్రెయిన్లు, రోడ్లు, ఇన్ ఫ్రాస్ట్రక్చర్కు లక్ష ఖర్చు.స్థలం విలువ 6 లక్షల నుంచి 10 లక్షలు, 15 లక్షల దాకా కూడా పోతుందని చెప్పడానికి గర్వ పడుతున్నా. ఇళ్ల మహాయజ్ఞం ద్వారా 2 - 3 లక్షల కోట్ల ఆస్తిని ప్రతి అక్కచెల్లెమ్మల చేతిలో పెడుతున్నాం.

దేవుడు నాకిచ్చిన అవకాశానికి ఇంతకన్నా సంతోషం ఉంటుందా. కొంత మందికి ఈర్ష్య ద్వేషం ఎక్కువయ్యాయి. నిరుపేదలకు నివాసం ఉండే 300 చ.అ. ప్లాట్ కట్టడానికి అయ్యే ఖర్చు అడుగుకు 2వేలు. ఒక్కో ప్లాట్ కు దాదాపు 5.75 లక్షలు కట్టడానికి, మౌలిక సదుపాయాలకు మరో లక్ష. 300 అడుగులు 6.75 లక్షలు ఖర్చయ్యే ప్లాట్ కు కేంద్రం 1.50 లక్షలు ఇస్తే రాష్ట్రం 1.5 లక్ష ఇస్తోంది. మిగిలిన 3 లక్షల రూపాయలు చంద్రబాబు హయాంలో పేద వాడి పేరు మీద అప్పుగా రాశారు. ప్రతి నెలా 3 వేలు 20 ఏళ్లపాటు పేదవాడు కడుతూ పోవాలి. పేదవాడు 300 అడుగుల ఇంటిని సొంతం చేసుకొనేందుకు 7.20 లక్షలు జేబు నుంచి కట్టాలి. అది చంద్రబాబు హయాంలో తెచ్చిన టిడ్కో పథకం.

చంద్రబాబు హయాంలో.. నేల మీద ఇళ్లు లేవు, పట్టాలేదు, ఉచితంగా ఇచ్చింది అంతకన్నా లేదు. కానీ మీ బిడ్డ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం 300 చ.అ.లో నిర్మిస్తున్న టిడ్కో ఇళ్లు 1,43,600 ఇళ్లు. అన్ని హక్కులతో ఫ్రీ రిజిస్ట్రేషన్ చేసి ఇస్తున్నాం. వీటి విలువ 6.75 లక్షలు. వీటిని ఒక్క రూపాయికే ఇస్తున్నాం.

365 చదరపు అడుగలకి సంబంధించి గతంలో ఇదే మాదిరిగా లెక్కలు కట్టారు. రాష్ట్రం, కేంద్రం ఇస్తున్న 3 లక్షల సబ్సిడీకి అదనంగా 365 చ.అ. వాటికి 50 వేలు కట్టించుకున్నారు. మీ బిడ్డ వచ్చిన తర్వాత 3 లక్షలు ఇవ్వడమే కాకుండా ఇన్ ఫ్రా స్ట్రక్చర్ కోసం లక్ష, మరో 25 వేలు కలిపి ప్రతి పేద వాడికి 4.25 లక్షలు సబ్సిడీ ఇస్తున్నాం. 430 చ.అ. తీసుకున్న ప్రతి పేద వాడికీ 3 లక్షలు కాకుండా, డిపాజిట్ లక్ష నుంచి 50 వేలకు తగ్గించాం. రూ. 4.50 లక్షల సబ్సిడీ ఇస్తున్నాం.

టిడ్కో ఇళ్ల ద్వారా అక్కచెల్లెమ్మల కుటుంబాలకు ప్రభుత్వం 16,601 కోట్లు ఖర్చు భరిస్తోంది. ఇది వాస్తవం. అయితే, ఇందులో చంద్రబాబు చేసింది ఏమిటి అని అడుగుతున్నా. గుమాస్తాగిరీ పని కూడా సరిగ్గా చేయలేదు. తాను చేయని పనులు చేసినట్లుగా ప్రచారం చేసుకోవడం తప్ప చేసిందేమిటి?. నాలుగేళ్లలో మనందరి ప్రభుత్వం ఇన్ని లక్షల ఇళ్లు ఎలా కట్టగలిగింది. ఆలోచన చేయాలి.మరి ఇదే పనిని 30 ఏళ్ల క్రితమే సీఎం అయిన ఈ బాబు ఎందుకు చేయలేకపోయాడు ప్రతి ఒక్కరూ ఆలోచన చేయాలి.బాబు పేదల వ్యతిరేకి కాబట్టి చేయలేదు.

అమరావతిలో పేదలకు ఇళ్లపట్టాలిస్తే అక్కడ డెమోగ్రఫిక్ ఇంబ్యాలన్స్ వస్తుందని ఏకంగా కోర్టుల్లో కూడా నిస్సిగ్గుగా వాదించారు. అదే అమరావతిలో 50 వేల మంది అక్కచెల్లెమ్మలకు సుప్రీంకోర్టు వరకు వెళ్లి పోరాడి ఇళ్ల స్థలాలు ఇచ్చాం. ఇదే పనిని ఈ బాబు ఎందుకు చేయలేదని ఆలోచన చేయాలి. ఈ నాలుగేళ్లు సంవత్సరాల కాలంలో 2.16 లక్షల కోట్లు నేరుగా బటన్ నొక్కి లంచాలు లేకుండా, వివక్ష లేకుండా నేరుగా వెళ్తున్నాయి.

## నిర్మాణ రంగంలో విశాఖదే ప్రథమ స్థానం

తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం. దేశంలోని ప్రముఖ నగరాల అభివృద్ధిలో బిల్డర్స్ అసోసియేషన్ పాత్ర ముఖ్యమని, శాఖ అభివృద్ధికి బిల్డర్స్ అసోసియేషన్ పూర్తి సహకారం అందించాలన్నారు. త్వరలో విశాఖపట్నం రాష్ట్ర భవిష్యత్తుగా మారుతుందని అమర్‌నాథ్ అన్నారు.

రానున్న కాలంలో నిర్మాణ రంగంలో 1.2 లక్షల కోట్ల డాలర్లు వెచ్చించనున్నట్లు మంత్రి అమర్‌నాథ్ తెలిపారు. ఇందులో 250 రంగాలను అనుసంధానం చేసినట్లు ఆయన వెల్లడించారు. నిర్మాణ రంగంలో సాంకేతికతను మార్చడం ద్వారా 2000 కోట్ల పెట్టుబడితో ఉత్పత్తి చేస్తున్న సంస్థ కేవలం 600 మంది కార్మికులకే ఉపాధి కల్పించిందంటే సాంకేతికత ఏ స్థాయిలో పెరిగిపోయిందో అర్థం చేసుకోవచ్చు. ఆ పరిశ్రమలకు నైపుణ్యం కలిగిన కార్మికులను అందించేందుకు 192 స్కిల్ హబ్‌లను ఏర్పాటు చేసినట్లు అమర్‌నాథ్ వెల్లడించారు. కాంట్రాక్టర్ల బకాయి బిల్లులను క్లియర్ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు.

## నిషేధిత ప్లాస్టిక్ కలిగి ఉంటే భారీ స్థాయిలో అపరాధ రుసుం

పాటు ఆరు లక్షల రూపాయలు అపరాధ రుసుం వసూలు చేయడం జరిగిందని తెలిపారు. నగరంలోని వ్యాపారస్తులు, వినియోగదారులు నిషేధిత ప్లాస్టిక్ ను వాడరాదని, ప్రత్యామ్నయ వస్తువులైన క్లాత్, నారా, కాగితపు సంచులను ఉపయోగించాలని కూడా ఈ ప్రత్యేక బృందాల ద్వారా దుకాణదారులకు, వినియోగదారులకు అవగాహన కల్పించడం జరిగినది అని తెలిపారు.

## 23వ తేది నుంచి "జగనన్న సురక్ష"

ఈ కార్యక్రమంలో జివియంసి కమీషనర్ సియం సాయికాంత్ వర్మ, జాయింట్ కలెక్టర్ కె.యస్ విశ్వనాథన్, డీఆర్వో శ్రీనివాస మూర్తి, ఆర్డీఓలు బాస్కరరావు, హుస్సేన్ సాహెబ్, డిఎల్ డీఓ పూర్ణిమా దేవి, జోనల్ కమీషనర్లు, తహసీల్దార్లు, మున్సిపల్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ మార్కెటింగ్ వ్యవస్థ మరింతగా విస్తృతం

స్పష్టం చేశారు. అనంతరం గ్రామ ప్రజలనుంచి వినతులను స్వీకరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లాపరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఎంపిపి తాడ్డి కృష్ణవేణి, ఆర్‌డిఓ ఎం.అప్పారావు, మార్కెటింగ్ ఎడి గంగాధర్, డిఇ కోటయ్య, తాశిల్దార్ విజయభాస్కర్, ఎంపిడిఓ రత్నం, ఏఓ శ్రావణి తేజ, ఏఈ ఆర్.పార్వతి, డిసిఎంఎస్ మాజీ చైర్మన్లు ఎస్‌వి రమణరాజు, కెవి సూర్యనారాయణరాజు, జెడ్‌పిటిసి శీర అప్పలనాయుడు, తాడ్డి వేణు, పొట్నూరు సన్యాసినాయుడు, మీసాల విశ్వేశ్వర్రావు తదితర నాయకులు పాల్గొన్నారు.




శ్రీ అసంగానంద ఆశ్రమం,
శ్రీ మృత్యుంజయేశ్వర ఆలయం,పెద్దవాల్తేరు,విశాఖపట్టణం.
మెగా హెల్త్ క్యాంప్
మరియు రక్తదాన శిబిరం
PINNACLE HOSPITALS
CARE TO CURE
V DENTAL
MULTISPECIALITY COSMETIC & IMPLANT CENTRE
Sankarmatam Road, opp. Baker's den, Dwaraka Nagar, Visakhapatnam. Call: 7989216351
పినాసిల్ ఆసుపత్రి మరియు 'వి' డెంటల్ వారి సహకారంతో
బి.పి., షుగర్, ఇ.సి.జి., డెంటల్, మరియు
జనరల్ పరీక్షలు ఉచిత మందుల పంపిణీ
తేది: 18-06-2023 ఆదివారం, ఉదయం 8-00 గంటల నుండి
వేదిక: శ్రీఅసంగానంద ఆశ్రమము,
శ్రీ మృత్యుంజయేశ్వర ఆలయం, పెద్దవాల్తేరు, విశాఖపట్నం-17
ఈ ఉచిత మెగా హెల్త్‌క్యాంపు లో పాల్గోని ఈ అవకాశం సద్వినియోగం చేసుకోవలసినదిగా మనవి
ఇతర వివరాలకు:
ఎం.వి. శ్రీనివాస రెడ్డి 9393909053,
కాగితాల సత్యనారాయణ రెడ్డి 9491306377,
ఇట్లు
ఆశ్రమ కమిటీ
శ్రీ అసంగానంద ఆశ్రమం,
పెద్దవాల్తేరు,విశాఖపట్టణం.

# విశాఖ సమాచారమ్

శనివారం 17-06-2023


## తల్లి సాత్వికురాలైనా పిల్లలు ఆవేశపరులౌతున్నారు ఎందుకు?

ఇది మన సనాతన ధర్మం చెబుతున్నది. మనవారు దీన్ని ఎప్పుడో మరిచారు.

వంటచేయడం వడ్డించడం ఒక వరం. అయితే అది ఇప్పుడు మారింది. వంట ఇల్లు ఒక దేవాలయం. పొయ్యి వెలిగించడం అంటే అగ్ని హోత్రం వెలిగించడమే. అది భక్తిగా.. భగవంతుని తలుస్తూ 'నేను చేయ బోయే పదార్థాలు మా ఇంట్లో సభ్యులందరికీ ఆకలి తీర్చి ఆరోగ్యం చేకూర్చాల'ని భగవంతుని ప్రార్థిస్తూ చేయాలి అని పెద్దలు చెబుతారు. అందుకే మన పూర్వీకులు ఏదో ఒక పారాయణం చేస్తూ వంట చేసే వారు.

వంట చేసిన వారి మానసిక స్థితి తిన్నవారిపై కూడా ప్రభావం చూపుతుంది అంటారు.

"అతిథి దేవో భవ" అన్నారు. అంత భక్తితో వంట చేయాలి, వడ్డించాలి. ఏదో అలా వంట చేసి అందమైన టేబుల్ మీద అందమైన పాత్రలలో సర్దడం కాదు. నేల మీద అరిటాకులో వడ్డించినా మంచి మనసుతో వండి వడ్డించడం అవసరం.

అలాగే చాలా మంది ఇంట్లో ఎంగిళ్ళకు ప్రాధాన్యత ఇవ్వరు. తింటున్న కుడిచేత్తో మారు వడ్డించుకోడం.. ఒకరి పళ్ళెంలో నుండి ఒకరు తీసుకుని తినడం, ఫ్రిజ్ లో బాటిల్ ని నోటికి కరిచి పెట్టుకుని తాగడం ఇలా చాలా ఉంటాయి. వచ్చిన వారికి ఎంగిలి పెట్టిన పాపం ఊరికే పోదు. అందుకే నియమంతో ఉండే వారు ఎవరూ వేరే వారి ఇంట్లో వేరేవారి చేతిమీద వీలైనంతవరకు తినకపోవడమే మంచిది.

మరొక విషయం. నేడు రోడ్డు మీద ఎవరో వండినదో తినడం ఎక్కువయ్యింది అందుకే ఇంత గందర గోళం.

అందుకే తల్లి సాత్వికురాలైనా పిల్లలు ఆవేశ పరులవుతున్నారు.

సాధ్యమైనంతవరకు సవరించుకునే ప్రయత్నం చేద్దాం తప్పేమిలేదుగా!

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు స్వాగతం పలికిన గవర్నర్ తమిళిసై, సీఎం కేసీఆర్



హైదరాబాద్: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము హైదరాబాద్ చేరుకున్నారు. బేగంపేట విమానాశ్రయానికి చేరుకున్న రాష్ట్రపతికి తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్, గవర్నర్ తమిళిసై సౌందరరాజన్, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, డీజీపీ స్వాగతం పలికారు. ఇవాళ రాత్రి రాజ్‌భవన్‌లోనే రాష్ట్రపతి బస చేయనున్నారు. శనివారం ఉదయం దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో జరగనున్న కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌కు రాష్ట్రపతి హాజరుకానున్నారు.

## విశాఖ ఘటన మరువక ముందే ఏలూరులో యువకుడి కిడ్నాప్ కలకలం

**ఏలూరు:** విశాఖలో ఎంపీ కుటుంబ సభ్యుల కిడ్నాప్ ఘటన మరువక ముందే ఏలూరు ప్రభుత్వ ఆసుపత్రిలో యువకుడి కిడ్నాప్ ఘటన కలకలం రేపింది. చేబ్రోలులో స్టేషన్ మాస్టర్‌గా పనిచేస్తున్న చంద్రశేఖర్ భార్య రెండేళ్ల క్రితం చనిపోయింది. దీంతో అతడు మరో యువతిని రెండో వివాహం చేసుకున్నాడు. ఆమె ప్రస్తుతం ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తోంది. ఆమెతో కూడా విభేదాలు రావడంతో కొంతకాలంగా ఇద్దరూ వేర్వేరుగా ఉంటున్నారు. నిన్న రాత్రి ఆమెతో మాట్లాడేందుకు చంద్రశేఖర్ ఏలూరు ప్రభుత్వాసుపత్రికి వచ్చాడు.

ఈ నేపథ్యంలో అతన్ని అనుసరిస్తూ వచ్చిన కొందరు యువకులు చంద్రశేఖర్‌ను కొట్టుకుంటూ తీసుకెళ్లారు. నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి ఖాళీ ప్రాంసరీ నోట్లు, కొన్ని కాగితాలపై సంతకాలు తీసుకుని, చితక బాది వదిలేశారు. కిడ్నాప్‌నకు ఉపయోగించిన వాహనం అధికార పార్టీకి చెందిన నాయకుడిదిగా గుర్తించారు. దాడికి పాల్పడిన ఆరుగురు నిందితులను అరెస్టు చేసినట్టు పోలీసులు తెలిపారు. కిడ్నాపర్ల దాడి దృశ్యాలు ఆసుపత్రి సీసీ కెమెరాల్లో నమోదయ్యాయి.

## ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమం ఎంతో కీలకం



**విజయనగరం:** జిల్లాలో వచ్చే జూలై నుంచి ప్రారంభమయ్యే ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం ఎంతో కీలకమైనదని, అందువల్ల దీనిపై ఆయా నియోజకవర్గాల ఇ.ఆర్.ఓలు ప్రత్యేక దృష్టిసారించి తప్పొప్పులు లేని ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందే దిశగా అన్ని చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శ్రీమతి నాగలక్ష్మి ఎస్ ఆదేశించారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్లను గుర్తించే కార్యక్రమం చేపట్టడం ద్వారా ఓటర్ల జాబితా స్వచ్ఛీకరణ సాధ్యమవుతుందని, అందువల్ల ఈ కార్యక్రమానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముఖేష్ కుమార్ మీనా అన్ని జిల్లాల కలెక్టర్‌లు, జాయింట్ కలెక్టర్‌లతో శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్సులో పాల్గొన్న అనంతరం జిల్లాలోని ఇ.ఆర్.ఓలతో కలెక్టర్ ఓటర్ల జాబితా సవరణపై చర్చించారు.

ఈ సందర్భంగా మాట్లాడుతూ నాడు-నేడులో భాగంగా జిల్లాలోని చాలా పాఠశాలల్లో అదనపు వసతులు సమకూరాయని, ఏదైనా పోలింగ్ బూత్‌లు ఇరుకు గదుల్లో వున్నట్లయితే అటువంటి చోట కొత్తగా నిర్మించిన పాఠశాల భవనాల్లోకి పోలింగ్ కేంద్రాన్ని మార్చేలా ప్రతిపాదనలు చేయాలని ఆదేశించారు. పట్టణ ప్రాంతాల్లోని అనాధ గృహాల్లో వుంటున్న వారిని మునిసిపల్ అధికారుల సహాయంతో ఓటర్లుగా నమోదు చేయాలన్నారు. 18-19 సంవత్సరాల యువతను ఓటర్లుగా నమోదు చేయించాలన్నారు. ఇంటింటికీ వెళ్లి ఓటర్ల గుర్తింపు సర్వే చేసే సమయంలోనే ఈ యువతను గుర్తించాలన్నారు. అదేవిధంగా ఒకే వ్యక్తికి పలు నియోజకవర్గాల్లో ఓటులేకుండా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు.

ఓట్ల తొలగింపు ప్రక్రియలో ఎంతో అప్రమత్తంగా వ్యవహరించాలని పూర్తిగా నిబంధనలు పాటిస్తూ తగిన ఆధారాలతోనే ఓట్ల తొలగింపును చేపట్టాలని స్పష్టంచేశారు. ఆయా ప్రాంతాల్లోని ప్రముఖులు, ప్రజా ప్రతినిధులు, మాజీ ప్రతినిధులు తదితరుల పేర్లు ఓటర్ల జాబితాలో వున్నదీ లేనిదీ సరిచూసుకోవాలని చెప్పారు. ఒకే ఇంటి నెంబరుతో పది మంది కంటే ఎక్కువ మంది ఓటర్లు నమోదు కాకుండా చర్యలు చేపట్టాలని స్పష్టంచేశారు.

ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతిరావు, ఆర్.డి.ఓలు ఎం.వి.సూర్యకళ, అప్పారావు, ప్రత్యేక డిప్యూటీ కలెక్టర్‌లు సూర్యనారాయణ, సుదర్శన దొర, పద్మలీల, నూకరాజు, మునిసిపల్ కమిషనర్‌లు బాలాజీ ప్రసాద్, కృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికుల న్యాయమైన డిమాండ్‌లు పరిష్కరించాలి

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** గ్రేటర్ విశాఖమున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న (పారిశుద్ధ్య, ఇంజనీరింగ్, క్లాప్ డ్రైవర్స్, యుజిడి, వెటర్నరీ, వాటర్ సప్లైయ్, పార్కులు తదితర) కార్మికుల న్యాయమైన డిమాండ్‌లను తక్షణమే పరిష్కారం చేయాలని సిఐటియు విశాఖజిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది. మున్సిపల్ కార్మికులు ఈ నెల 19వ తేదీ నుండి జరుప తలపెట్టిన నిరవధిక సమ్మెకు సిఐటియు విశాఖ జిల్లా కమిటీ సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నది.

గత అనేక సంవత్సరాల నుండి మున్సిపల్ కార్పొరేషన్‌లో పనిచేసి చనిపోయిన, 60G లాగ్ అప్‌సెంట్, సిక్ అయిన వారి కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగాలు ఇవ్వాలని అడుగుతున్న కార్పొరేషన్ అధికారులు వారసులకు ఇవ్వకుండా నోటిఫికేషన్ ద్వారా ఉద్యోగాలు భర్తీ చేయడం సరికాదని 482 పోస్టులను వారసులకు ఇచ్చిన తరువాత మిగిలిన పోస్టులను నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలి. అలాగే క్లాప్ డ్రైవర్స్‌కు గౌ. జాయింట్ కమిషనర్ ఆఫ్ లేబర్ గారు ఇచ్చిన ఉత్తర్వులు ప్రకారం నెలకు 18,500/%--%రూ?లు జీతం చెల్లించాలని అలాగే గత సమ్మె సందర్భంగా అంగీకరించిన మినిట్స్‌ను అమలు చేయాలని కోరారు. సమ్మె వల్ల ప్రజలకు అసౌకర్యం కలిగితే దాని పూర్తి బాధ్యత కార్పొరేషన్ మరియు రాష్ట్ర ప్రభుత్వమే భాధ్యత వహించవలసి ఉంటుందని తెలియజేసారు.

సమస్యలు పరిష్కరించకుండా నిర్బంధం ద్వారా సమ్మెను విచ్ఛిన్నం చేయాలని ప్రయత్నం చేస్తే దానికి ప్రభుత్వం తగిన మూల్యం చెల్లించుకోవలసివస్తుందన్నారు.

## ఏపీ లాసెట్ ఫలితాలు విడుదల



(గుంటూరు): ఆంధ్రప్రదేశ్‌లో లాసెట్, పీజీ ఎల్ సెట్ పరీక్షల ఫలితాలు విడుదలయ్యాయి. ఈ ఫలితాలను ఆచార్య నాగార్జున యూనివర్సిటీ వీసీ రాజశేఖర్ శుక్రవారం సాయంత్రం విడుదల చేశారు. ఏపీలో న్యాయ కళాశాలల్లో మూడేళ్ళు, ఐదేళ్ల ఎల్ఎల్‌బీ, రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాల కోసం మే 20న ఈ పరీక్ష నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ ప్రవేశ పరీక్షలకు మొత్తం 16,203మంది హాజరు కాగా.. వారిలో 13,402మంది క్వాలిఫై అయినట్టు వీసీ వెల్లడించారు.

**ఫలితాల కోసం క్లిక్ చేయండి**

మూడేళ్ల బీఎల్/ఎల్ఎల్‌బీ: లాసెట్‌లో కొవ్వూరు హర్షవర్దన్ రాజు ఫస్ట్ ర్యాంకులో నిలవగా.. ఆ తర్వాతి ర్యాంకుల్లో గంగాధర్ కునపులి (ప్రకాశం జిల్లా), పితాని సందీప్ (కోనసీమ), అంబటి సత్యనారాయణ (ఏలూరు), పొల్లకట్ల లోకేశ్ (వైఎస్ఆర్ కడప), భవసాగర్ (నెల్లూరు), పుట్టా వీవీ సతీశ్ బాబు (కాకినాడ), దాసరి మెహర్ హేమంత్ (కృష్ణా), కోదండపాణి (బాపట్ల), కె.రాజశేఖర్ రెడ్డి (నంద్యాల) తర్వాత పది ర్యాంకుల్లో మెరిశారు.

**ఐదేళ్ల బీఎల్/ఎల్ఎల్‌బీలో టాపర్లు వీళ్లే..**

లాసెట్‌లో ఐదేళ్ల ఎల్ఎల్‌బీ కోర్సుల్లో ప్రవేశాలకు పరీక్ష రాసిన వారిలో మరుపల్లి రమేశ్ (విశాఖ), చెన్నుపాటి లిఖిత (గుంటూరు), అలతుర్తి రవీంద్ర చారి (ప్రకాశం), ఎన్.నరసింహ (అనకాపల్లి), మైలపల్లి సాగర్ (అనకాపల్లి), కొండవీటి ఎలిజబెత్ గ్రేస్ (ఎన్టీఆర్ జిల్లా), ఓం కారం వెంకట బిందు ( (నెల్లూరు), గంజి దేవిశ్రీ నీల (బాపట్ల), సాధ్విక్ వేముల (కరీంనగర్), దామల శ్రీహరి (నంద్యాల) టాపర్లుగా నిలిచారు.

రెండేళ్ల ఎల్ఎల్ఎం టాపర్లు వీరే..


లాసెట్‌లో రెండేళ్ల ఎల్ఎల్ఎం కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ప్రవేశ పరీక్షలో రవీంద్రబాబు (ఎన్టీఆర్ జిల్లా), సాయి నాగ శ్రీబాల (ఏలూరు), సాది సింధుజ రెడ్డి (విశాఖపట్నం), మజ్జి వంశీకృష్ణ (శ్రీకాకుళం), లలితశ్రీ (విశాఖపట్నం), రఘునాథ్ పోపూరి (గుంటూరు), పవన్ కుమార్ కోసూరి (గుంటూరు), యంపటి శిరీషా రెడ్డి (గుంటూరు), ముప్పాళ్ల సుప్రియ (పల్నాడు), సత్యప్రసాద్ జంపా(అనకాపల్లి) టాపర్లుగా మెరిశారు.

## అద్భుతమైన ఘన విజయాన్ని సాధించిన అన్ అకాడమీ: దాదాపు 23,000 మంది విద్యార్థులు నెట్ యూజ 2023కి అర్హత సాధించారు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భారతదేశంలో అతిపెద్ద లెర్నింగ్ యాప్ మరియు ఫ్లాట్ ఫార్మ్" అనగానే అందరికి గుర్తుకువచ్చేది అన్ అకాడమి. ఎందరో విద్యార్థుల పాలిట వరంగా, వారి కలలను నెరవేర్చి సంస్థగా రోజురోజుకి అభివృద్ధి చెందుతోంది. తాజాగా భారతదేశంలోనే అత్యంత కఠినమైన పరీక్షగా పేరుపొందిన నిట్ యూజ 2023లోనూ సత్తా చాటారు అన్ అకాడమీ విద్యార్థులు. ఈ సందర్భంగా వారి గురించి ప్రకటించడం గర్వంగా ఉంది. అంకితభావం మరియు కృషి మరియు పట్టుదలతో సిట్ యూజీ 2023లో అత్యుత్తమ ర్యాంక్లను సాధించి, సరికొత్త బెంచ్ మార్క్ ను నెలకొల్పారు. విద్యార్థులు.

దాదాపు 23,000 మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులు నీట్ యూజ 2023కి అర్హత సాధించారు. ఇది అన్ అకాడమీ యొక్క అద్భుతమైన మరియు సమగ్రమైన లెర్నింగ్ కార్యక్రమాల ద్వారా సాధ్యమైంది. ఇక ఫలితాలను ఒక్కసారి గమనిస్తే... 6 మంది విద్యార్థులు టాప్ 100లో ర్యాంకులు సాధించారు. 54 మంది విద్యార్థులు టాప్ 1000 ర్యాంకులు సాధించారు. అంతేకాకుండా, 3 మంది విద్యార్థులు రాష్ట్ర టాపర్లుగా మరియు 4 మంది. విద్యార్థులు కటగిరిలో టాప్ పొజిషన్లలో నిలిచారు.

## ఎంఒడి కన్సల్టేటివ్ కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించిన రక్షణ మంత్రి



**విజయవాడ, (పీఐబీ):** రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ జూన్ 16, 2023న కర్ణాటకలోని బెంగళూరులో 'రక్షణ తయారీలో స్వావలంబన'పై జరిగిన రక్షణ మంత్రిత్వ శాఖ సంప్రదింపుల కమిటీ సమావేశానికి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో ఉభయ సభలకు చెందిన కమిటీ సభ్యులు రక్షణలో 'ఆత్మనిర్భర్త' సాధించడానికి రక్షణ మంత్రిత్వ శాఖ (ఎంఒడి) తీసుకున్న కార్యక్రమాలు మరియు నిర్ణయాల కారణంగా ఇప్పటివరకు సాధించిన పురోగతి గురించి పార్లమెంటుకు వివరించబడింది.

దేశ భద్రతను పెంపొందించడానికి మరియు సాయుధ దళాలను సాంకేతికంగా అభివృద్ధి చెందడానికి నిరంతరం అభివృద్ధి చెందుతున్న ప్రపంచ దృష్టాంతంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి ప్రభుత్వం చేస్తున్న నిరంతర ప్రయత్నాన్ని రక్షణ మంత్రి హైలైట్ చేశారు.స్వావలంబనను నిర్ధారించడానికి అత్యంత ముఖ్యమైన అంశాలలో ఒకటిగా పేర్కొంటూ లక్ష్యాన్ని సాధించడానికి అనేక నిర్ణయాలు తీసుకున్నట్లు ఆయన పేర్కొన్నారు. వీటిలో మూలధన వ్యయంతో సహా రక్షణ బడ్జెట్‌లో స్థిరమైన పెరుగుదల ఉంటుందిబీ 2023-24 ఆర్థిక సంవత్సరంలో దేశీయ పరిశ్రమకు రక్షణ మూలధన సేకరణ బడ్జెట్‌లో రికార్డు స్థాయిలో 75 శాతం కేటాయించడం మరియు సానుకూల స్వదేశీ జాబితాలను జారీ చేయడం గమనించదగ్గ అంశం.

ప్రభుత్వ నిర్ణయాలు సానుకూల ఫలితాలు చూపుతున్నాయని నేడు దేశీయంగా జలాంతర్గాములు, యుద్ధ విమానాలు, హెలికాప్టర్లు మరియు ఆయుధాలను తయారు చేస్తోందని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ నొక్కి చెప్పారు. అభివృద్ధి చెందుతున్న రక్షణ పరిశ్రమ దేశీయ అవసరాలను తీర్చడమే కాకుండా స్నేహపూర్వక దేశాల భద్రతా అవసరాలను కూడా తీర్చగలదని ఆయన అన్నారు. "గత ఆర్థిక సంవత్సరంలో మన రక్షణ రంగ ఉత్పత్తి లక్ష కోట్ల రూపాయలను దాటగా, ఎగుమతులు 16,000 కోట్ల రూపాయలకు చేరుకున్నాయి. రక్షణ రంగం మరియు దేశం మొత్తం సరైన మార్గంలో ఉన్నాయనడానికి ఇది నిదర్శనం" అని ఆయన అన్నారు.

భావజాలంతో సంబంధం లేకుండా సంపూర్ణ స్వావలంబన లక్ష్యాన్ని సాధించడానికి అన్ని వర్గాల నుండి ఎల్లప్పుడూ ఏకాభిప్రాయం ఉందని రక్షణ మంత్రి ప్రశంసించారు. "భారతదేశాన్ని దిగుమతిదారుగా కాకుండా రక్షణ ఎగుమతిదారుగా మార్చాలనుకుంటే 'నేషన్ ఫస్ట్' అనే ఆలోచనతో ప్రతి పరిస్థితిలో మనం కలిసి నిలబడాలి. అప్పుడే ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని చేరుకోగలుగుతాం" అని అన్నారు.

చర్చ సందర్భంగా కమిటీ సభ్యులు విలువైన సలహాలు ఇవ్వడంతో రక్షణ మంత్రి ప్రశంసించారు. ఆయన సూచనలను పొందుపరిచేందుకు కృషి చేస్తామన్నారు.

రక్షణశాఖ సహాయమంత్రి శ్రీ అజయ్ భట్‌బీ చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్‌బీ రక్షణ కార్యదర్శి శ్రీ గిరిధర్ అరమనేబీ సెక్రటరీ (మాజీ సైనికుల సంక్షేమం) శ్రీ విజయ్ కుమార్ సింగ్ మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ఆర్ అండ్ డి సెక్రటరీ మరియు డిఆర్‌డిఓ ఛైర్మన్ డాక్టర్ సమీర్ వి కామత్ కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## ఆధార్ ఉచిత అప్‌డేట్ గడువు సెప్టెంబరు 14 వరకు




**న్యూఢిల్లీ:** ఆధార్ కార్డు వివరాలను ఉచితంగా అప్‌డేట్ చేసుకోవాలనుకునే వినియోగదారులకు శుభవార్త. ఆధార్ వివరాలను ఫ్రీగా అప్‌డేట్ చేసుకునేందుకు కేంద్రం మరింత గడువు ఇచ్చింది. జూన్ 14 వరకే చివరి తేదీ ఉండగా.. ఉచితంగా ఆధార్ వివరాలను అప్‌డేట్ చేసుకునేందుకు ఈ తేదీని సెప్టెంబర్ 14 వరకు పొడిగించింది. 14 తర్వాత డబ్బులు చెల్లించి అప్‌డేట్ చేసుకోవాలని పేర్కొన్న విషయం తెలిసిందే.

కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలోనే 'భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ' (UIDAI) మార్చి 15 నుంచి ఉచితంగా అప్‌డేట్ చేసుకునేందుకు అవకాశం కల్పించిన విషయం తెలిసిందే. ఈ ప్రక్రియకు జూన్ 14 వరకు గడువు ఇచ్చింది. ఇప్పుడు ఈ గడువును సెప్టెంబర్ 14 వరకు పొడిగించింది.

యూనిక్ ఐడెంటిఫికేషన్ అథారిటీ ఆఫ్ ఇండియా (UIDAI) ఉచిత ఆధార్ అప్‌డేట్ సేవను జూన్ 14 నుంచి సెప్టెంబర్ 14, 2023 వరకు 3 నెలల పాటు పొడిగించింది. కాగా, యూఐడీఏఐ నిబంధనల ప్రకారం ప్రతి పదేళ్లకోసారి ఆధార్‌కు సంబంధించిన వివరాలు అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. దీనికి ఆయా రుజువు పత్రాలు సమర్పించాలి.

ఉచిత సేవలు మైఆధార్ పోర్టల్‌లో మాత్రమే అందుబాటులో ఉంటాయి. పేరు, పుట్టినతేదీ, చిరునామా వంటి మార్పులు, చేర్పులు చేసుకోవచ్చు. ఉచితంగా గడువు మిగిశాక మునుపటిలాగే ఆధార్ కేంద్రాల్లో రూ. 50 చెల్లించి అప్‌డేట్ చేసుకోవచ్చు.

**ఉచిత సేవను ఎలా ఉపయోగించాలి?**

వినియోగదారులు తమ ఆధార్ నంబర్‌ను ఉపయోగించి https://myaadhaar.uidai.gov.in/portalకి లాగిన్ చేయడం ద్వారా ఉచిత సేవను యాక్సెస్ చేయవచ్చు . రిజిస్టర్డ్ మొబైల్ నంబర్‌కు వన్ టైమ్ పాస్‌వర్డ్ (OTP) పంపబడుతుంది.

ఇంకా, వినియోగదారులు 'డాక్యుమెంట్ అప్‌డేట్'కి వెళ్లి, వారి వివరాలను ధృవీకరించవచ్చు. వారి సమాచారాన్ని తిరిగి ధృవీకరించడానికి పత్రాలను అప్‌లోడ్ చేయవచ్చు.

సదుపాయాన్ని పొందేందుకు, అధికారిక వెబ్‌సైట్‌లో గుర్తింపు, చిరునామా రుజువును సమర్పించాలి.

ఆన్‌లైన్‌లో ఆధార్‌లోని చిరునామాను నవీకరించడానికి ఇక్కడ దశలు ఉన్నాయి:

దశ 1: ఆధార్ సెల్ఫ్ సర్వీస్ అప్‌డేట్ పోర్టల్‌కి వెళ్లి, 'ప్రొసీడ్ టు అప్‌డేట్ అడ్రస్' ఆప్షన్‌పై క్లిక్ చేయండి.

దశ 2: ఆధార్ నంబర్, రిజిస్టర్డ్ మొబైల్ నంబర్, OTPని ఉపయోగించి లాగిన్ చేయండి.

దశ 3: చెల్లుబాటు అయ్యే చిరునామా రుజువు విషయంలో, 'చిరునామాను నవీకరించడానికి కొనసాగండి'పై క్లిక్ చేయండి.

దశ 4: 12-అంకెల ఆధార్ నంబర్‌ను నమోదు చేసి, 'OTP పంపు'పై క్లిక్ చేయండి.

దశ 5: OTPని నమోదు చేసి, ఆధార్ ఖాతాకు లాగిన్ అవ్వండి.

దశ 6: 'అడ్రస్ ప్రూఫ్ ద్వారా అప్‌డేట్ అడ్రస్' ఎంపికను ఎంచుకున్న తర్వాత కొత్త చిరునామాను నమోదు చేయండి. 'అప్‌డేట్ అడ్రస్ విస్ సీక్రెట్ కోడ్' ఎంపికను కూడా ఉపయోగించవచ్చు.

దశ 7: 'చిరునామా రుజువు'లో పేర్కొన్న నివాస చిరునామాను నమోదు చేయండి.

దశ 8: ఇప్పుడు, అడ్రస్ ప్రూఫ్‌గా సమర్పించాల్సిన డాక్యుమెంట్ రకాన్ని ఎంచుకోండి.

దశ 9: చిరునామా రుజువు స్కాన్ చేసిన కాపీని అప్‌లోడ్ చేసి, 'సమర్పించు' బటన్‌పై క్లిక్ చేయండి.

దశ 10: ఆధార్ అప్‌డేట్ అభ్యర్థన ఆమోదించబడుతుంది, 14-అంకెల అప్‌డేట్ రిక్వెస్ట్ నంబర్ (URN) రూపొందించబడుతుంది.

# రోగ నిరోధక శక్తిని పెంచే నేరేడు




తినడానికి అంత రుచిగా ఉండని పదార్థాలు మన శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అందులో నేరేడు పండు. దీన్ని అల్ల నేరవళ్ల అని కూడా అంటారు. ఈ పండ్లు వేసవిలో విరిగా లభిస్తాయి. అయితే ఇవి తింటే కాస్త వగరుగా అనిపించినా.. శరీరానికి ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి.నేరేడు పండ్లలో ఔషధ గుణాలు పుష్కలంగా ఉన్నాయి. ఒక్క నేరేడు పండులో 1.41 మిల్లీగ్రాముల ఐరన్ ఉంటుంది. అలాగే 15 మిల్లీగ్రాముల కాల్షియం ఉంటుంది.

ఈ పండులో సి విటమిన్ కూడా అధికంగా ఉంటుంది. నేరేడు పండు లో ప్రొటీన్లు, ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్లు, కాల్షియం, ఐరన్, ఫాస్పరస్, పొటాషియం, మాంగనీస్, విటమిన్ సి మరియు బి6 పుష్కలంగా ఎక్కువగా ఉంటాయి. ఇది హిమోగ్లోబిన్ పెంచడానికి ఉపయోగపడుతుంది. నేరేడు పండ్లు తినడం వల్ల రోగనిరోధక శక్తి కూడా పెరుగుతుంది. జీర్ణప్రక్రియను వేగవంతం చేసే లక్షణాలను నేరేడు పండులో ఉన్నాయి.

మధుమేహంతో బాధపడే వారికి నేరేడు పండ్లు చక్కని ఔషధంగా పని చేస్తాయి. అధిక మూత్రం, అధిక దాహం లక్షణాలను ఇవి తగ్గిస్తాయి. నేరేడు పండులో ఉండే ఫైటో కెమికల్స్ గుండె ఆరోగ్యానికి దోహదపడుతుంది. వీటితో పాటు యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండటం వల్ల ఇన్ఫెక్షన్ బారిన పడే అవకాశాలు చాలా తక్కువ ఉంటాయని నిపుణులు చెబుతున్నారు. నేరేడు పండు తింటే జలుబు, దగ్గు లాంటి చిన్న ఇన్ఫెక్షన్స్ నుంచి త్వరగా కోలుకోవచ్చట.

డయాబెటిక్ రోగులు ఈ పండ్లను ప్రతిరోజూ తీసుకుంటే షుగర్ అదుపులో ఉంటుంది. నేరేడులోని అధిక ఆల్కలాయిడ్ కంటెంట్ హైపర్గ్లైసీమియా లేదా అధిక రక్తంలో చక్కెర స్థాయిలను సమర్థవంతంగా నియంత్రిస్తుందట. నేరేడు పండ్లతో పాటు, విత్తనాలు, ఆకులు, బెరడు చాలా ఉపయోగపడతాయి. నేరేడు పండ్లు ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతాయట. పై తొక్క తినేసి అందులోని విత్తనాలు ఊసేస్తారు. కానీ పండు మాత్రమే కాదు అందులోని విత్తనాలతో చేసిన పౌడర్ కూడా ఆరోగ్యానికి మంచిదని చెబుతున్నారు.

# మానసికారోగ్యానికి దోహదపడే నిద్ర



మనిషికి నిద్ర చాలా అవసరం. నిద్ర పోవడం వల్ల శరీరం శక్తిని పుంజుకుంటుంది. రోజంతా పడిన కష్టానికి నిద్ర ద్వారా విశ్రాంతి దొరకడమే కాకుండా శరీరం తనను తాను రిపేర్ చేసుకుంటుంది. నిద్ర సరిగ్గా లేకపోతే అది మానసికంగా, శారీరకంగా విపరీతమైన ప్రభావం చూపిస్తుంది. ఒక్క రోజు రాత్రి నిద్రపోకపోయినా నీరసంగా, ఏదో కోల్పోయినట్లుగా అనిపిస్తుంది. ఆరోగ్యంగా ఉండేందుకు, యాక్టివ్‌గా ఉండటానికి, మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉండాలంటే నిద్ర కీలకం.

ఆహారం, వ్యాయామం, నీటితో పాటు మనిషి నిద్ర కూడా చాలా ముఖ్యం. సరైన నిద్ర లేకపోతే మర్నాడు రోజంతా ఎలా ఉంటుందో మనందరికీ తెలిసిన విషయమే.

నవజాత శిశువులు(మొదటి 3 నెలలు): నవజాత శిశువులకు ఎక్కువ నిద్ర అవసరం. సాధారణంగా రోజుకు 14-17 గంటలు శిశువులు నిద్ర పోవాలి. తల్లి గర్భం నుంచి బయటకు వచ్చిన తర్వాత బయటి వాతావరణానికి శిశువు చాలా వేగంగా అలవాటు పడుతుంది. శరీరం చాలా సమాచారాన్ని సేకరిస్తుంది. ఇంతటి సమాచారాన్ని ప్రాసెస్ చేసుకోవడానికి శరీరానికి శక్తి, విశ్రాంతి అవసరం.

శిశువులు(4-11 నెలలు): శిశువులకు చాలా నిద్ర అవసరం. నవజాత శిశువులతో పోలిస్తే 2 గంటల వరకు తక్కువే నిద్రపోతుంటారు. అంటే రోజుకు 12 నుంచి 15 గంటల పాటు శిశువులు నిద్ర పోవాలి. రోజులో కాసేపు ఆడుకుని, రాత్రంతా నిద్రపోతారు.

పసిపిల్లలు(1-2 సంవత్సరాలు): పసి బిడ్డలకు నిద్ర పోయే సమయం తగ్గుతూ వస్తుంది. రోజుకు 11-14 గంటలు నిద్ర పోవాల్సిందే. పసి బిడ్డలు పగటి పూట నిద్రపోతారు. అలాగే రాత్రంతా నిద్రపోతారు.

ప్రీస్కూలర్లు(3-5 సంవత్సరాలు): ప్రీస్కూలర్లకు రోజుకు 10-13 గంటల నిద్ర అవసరం. వారు 3-5 సంవత్సరాల వయస్సు పిల్లలు కూడా పగటి పూట నిద్రపోతుంటారు. కానీ వారు పెద్దయ్యే కొద్దీ తక్కువగా నిద్రపోతుంటారు.


పాఠశాల వయస్సు పిల్లలు (6-12 సంవత్సరాలు): పాఠశాల వయస్సు పిల్లలకు రోజుకు 9-11 గంటల నిద్ర అవసరం. వారు తర్వాత పడుకోవడం, మేల్కోవడం ప్రారంభించవచ్చు. కానీ వారు పాఠశాలలో, ఇంట్లో యాక్టివ్ గా ఉండటానికి తగినంత శక్తి కావాలి. ఆ శక్తి కోసం నిద్ర పోవాలి.

యువకులు (13-18 సంవత్సరాలు): టీనేజర్లకు రోజుకు 8-10 గంటల పాటు నిద్ర అవసరం. అయినప్పటికీ చాలా మంది యువకులు తగినంత నిద్ర పోరు. కంటి నిండా నిద్రలేకపోవడం వల్ల అలసట, ఏకాగ్రత కష్టం, మానసిక కల్లోలం వంటి సమస్యలకు దారితీస్తుంది.

పెద్దలు (18-64 సంవత్సరాలు): పెద్దలకు రోజుకు 7-9 గంటల నిద్ర అవసరం. అయినప్పటికీ కొంతమంది పెద్దలకు వారి వ్యక్తిగత అవసరాలను బట్టి ఎక్కువ లేదా తక్కువ నిద్ర అవసరం కావొచ్చు.

పెద్దలు (65ం సంవత్సరాలు): వృద్ధులకు తక్కువ నిద్ర సరిపోతుంది. అంటే కనీసం 7-8 గంటలు నిద్ర పోవాలి. అయితే కొంత మంది వృద్ధులకు ఎక్కువ నిద్ర అవసరం కావొచ్చు. ఆరోగ్య సమస్యలు ఉన్న వారికి మరింత ఎక్కువ నిద్ర అవసరం కావొచ్చు.

# నుదుటిపై ఉన్న నలుపును పోగొట్టుకోవడానికి వంటింటి చిట్కాలు



వేసవి కాలంలో మీ నుదిటిపై హైపర్పిగ్మెంటేషన్ సమస్య తరచుగా పెరుగుతుంది. దీనికి అతి పెద్ద కారణం ఈ సీజన్‌లో ప్రకాశవంతమైన సూర్యకాంతితో తాకడం లేదా పదేపదే చెమట తుడుచుకోవడం. మధుమేహం సమస్య ఉన్నవారిలో నుదురు రంగు కూడా నల్లగా ఉండే అవకాశం ఉంటుంది.

నుదిటి యొక్క ముదురు రంగును తేలికగా చేయడానికి, మీరు అనేక సహజ నివారణలు చేయవచ్చు, ఇవి నుదురు నలుపును తగ్గించడంలో సహాయపడతాయి. అయితే, ఈ నివారణలు వెంటనే వాటి ప్రభావాన్ని చూపించవని గుర్తుంచుకోవడం చాలా ముఖ్యం, కానీ క్రమంగా చూడవచ్చు. కాబట్టి నుదుటిపై ఉన్న నల్లదనాన్ని తొలగించడానికి కొన్ని సహజసిద్ధమైన హోం రెమెడీలను ఇక్కడ మీకు చెప్పబోతున్నాం, ఆ తర్వాత మీరు నుదుటిపై ఉన్న నలుపును తొలగించుకోవచ్చు.

**నుదురు నలుపును పోగొట్టే రెమెడీస్**

1. నిమ్మరసం నిమ్మరసం సహజ బ్లీచింగ్ ఏజెంట్ యొక్క లక్షణాలను కలిగి ఉంది, ఇది మీ చర్మాన్ని కాంతివంతం చేయడంలో సహాయపడుతుంది. దీన్ని ఉపయోగించడానికి, మీరు చేయాల్సిందల్లా తాజా నిమ్మకాయను పిండి మరియు దాని రసాన్ని తీయండి. దీని తర్వాత మీ నుదిటిపై అప్లై చేసి 15 నుండి 20 నిమిషాల పాటు అలాగే ఉంచండి. తర్వాత గోరువెచ్చని నీటితో ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.

2. కలబంద కలబందలో చర్మాన్ని కాంతివంతం చేసే గుణాలు ఉన్నాయి, దీని కారణంగా నుదిటిపై నల్ల మచ్చలను తగ్గించడంలో సహాయపడుతుంది. మీరు చేయాల్సిందల్లా తాజా కలబంద జెల్‌ను మీ నుదిటిపై అప్లై చేసి, 20 నిమిషాల తర్వాత నీటితో కడగాలి.

3. టమోటా రసం టొమాటో జ్యూస్‌లో ఉండే సహజసిద్ధమైన యాసిడ్స్ చర్మాన్ని కాంతివంతంగా మార్చడంలో సహాయపడతాయి. మీ నుదిటిపై టొమాటో రసాన్ని అప్లై చేసి 1 నిముషం అలాగే ఉంచి, ఆపై నీటితో శుభ్రం చేసుకోండి.

4. పసుపు పసుపును సహజ చర్మ కాంతివంతంగా పిలుస్తారు. దీన్ని ఉపయోగించడం వల్ల మీ నుదుటిపై ఉన్న నల్లదనాన్ని తొలగించుకోవచ్చు. మీరు చేయాల్సిందల్లా ఒక చెంచా పాలలో చిటికెడు పసుపు పొడిని కలపండి. దీని తర్వాత, కాసేపు ఇలా ఆరనివ్వండి మరియు 20 నిమిషాల తర్వాత గోరువెచ్చని నీటితో ముఖం కడగాలి.

5. బంగాళాదుంప రసం బంగాళాదుంపలలో సహజమైన బ్లీచ్ ఏజెంట్ యొక్క లక్షణాలు ఉన్నాయి, ఇవి చర్మాన్ని కాంతివంతంగా మార్చడంలో సహాయపడతాయి. ఒక పచ్చి బంగాళాదుంపను తురుము మరియు దాని రసాన్ని తీయండి. తర్వాత ఈ రసాన్ని మీ నుదుటిపై సర్క్యులర్ మోషన్‌లో అప్లై చేసి 2 నిమిషాల పాటు మసాజ్ చేసి 1 నిమిషం తర్వాత ముఖాన్ని శుభ్రం చేసుకోవాలి.

6. పెరుగులో మంచి బ్యాక్టీరియా ఉంటుం ది, ఇది టానింగ్‌ను తొలగించడంలో మంచి ప్రభావాన్ని చూపుతుంది. ఇది చర్మానికి మెరు పు మరియు మెరుపును కూడా తెస్తుంది. పెరు గును నుదుటిపై రాసి తేలికపాటి చేతితో మసాజ్ చేసి అరగంట పాటు ఉంచిన తర్వాత కడిగేయాలి.

7. నూనె టానింగ్‌ను తొలగించడంలో నూనెలు కూడా ప్రభావవంతంగా ఉంటాయి. నూనెలు చర్మాన్ని శుభ్రపరిచే అనేక రకాల కొవ్వు ఆమ్లాలను కలిగి ఉంటాయి. హైపర్‌పిగ్మెంటేషన్‌ను తగ్గించడానికి ఈ నూనెలను కూడా పూయవచ్చు. కొబ్బరినూనె, ఆలివ్ నూనె కలిపి నుదుటిపై రాసుకుని మర్దన చేసి కడిగితే మంచి ఫలితం ఉంటుంది. ఇది వారానికి 3 నుండి 4 సార్లు పర్తించవచ్చు.

# శరీరంలో పెంపొందే బ్యాక్టీరియాకు మీరు తినే చక్కరే ఆహారం



తినేటప్పుడు తియ్యగా, రుచికరంగా ఉంది కదా అని ఎక్కువ పంచదార తిన్నారనుకోండి.. అది మీ ఆరోగ్యానికి హాని చేస్తుంది. ముఖ్యంగా అధిక మోతాదులో తీసుకున్న పంచదార వల్ల శరీరంలో కొవ్వు తయారై అది శరీరంలో పేరుకుపోతుంది. ఫలితంగా అధిక బరువు పెరిగేందుకు కారణం అవుతుంది. అది కాస్తా మధుమేహం, ఊబకాయానికి దారితీస్తుంది. అంతేకాదు.. అధిక మొత్తంలో చక్కర తింటే మీ శరీరంలో జరిగే మార్పులు ఏంటి? ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయి అనే విషయం ఇప్పుడు తెలుసుకుందాం.

సాధారణంగా చక్కెరలో గ్లూకోజ్, ఫ్రక్టోజ్ ఉంటాయి. గ్లూకోజ్‌ని మన శరీరంలోని ప్రతి కణం వినియోగించుకుంటుంది కానీ ఫ్రక్టోజ్ విషయంలో అలా కాదు. ఫ్రక్టోజ్ కాలేయంలో మాత్రమే మెటాబలైజ్ అవుతుంది అని బెంగళూరులోని మణిపాల్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్, జనరల్ జిఐ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్ ప్రవీణ్ చెప్పుకొచ్చారు. కాలేయంలోకి చేరుకున్న అదనపు ఫ్రక్టోజ్ కొవ్వుగా మారుతుంది. అదే కానీ జరిగితే ఆ తరువాత కాలేయ వ్యాధి బారిన పడే ప్రమాదం ఉంది అని డా ప్రవీణ్ తెలిపారు. క్రమక్రమంగా అది హైపర్ ట్రైగ్లిజరిడెమియాగా మారుతుంది. అయ్యో ఇప్పటికే ఎక్కువ మోతాదులో చక్కర వినియోగించే అలవాటు ఉంది కదా మరి మా ఆరోగ్యం పరిస్థితి ఏంటి అని ఆందోళన చెందుతున్నారా ? దానికి కూడా ఒక పరిష్కారం ఉంది. లిపిడ్ ప్రొఫైల్ రక్త పరీక్షతో ఆ వ్యాధిని నిర్ధారించుకోవచ్చు.

వాస్తవానికి ఫైబర్ పుష్కలంగా ఉండే కూరగాయలు లేదా పండ్లు లేదా తృణధాన్యాలు ఆహారంగా తీసుకున్నప్పుడు మెదడులోని సంతృప్త కేంద్రం ఉత్తేజితం అవుతుంది. ఈ కారణంగానే ఎక్కువ ఆహారం తీసుకోవాలి అనే కోరిక కలగకుండా ఉంటుంది. అలాకాకుండా చక్కెర, ఉప్పు, ఫ్యాట్స్ కలిసిన ఆహార పదార్థాలు తిన్నప్పుడు అవి ఆకలిని తీర్చలేవు. అందుకే మరీ మరీ తినాలి అనే కోరిక కూడా కలుగుతుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారానికి, చక్కెర, ఉప్పు, కొవ్వు పదార్థాలు అధికంగా ఉన్న వాటికి మధ్ తేడా అదే.

చక్కెర అధికంగా తినే వారికి ఆ అలవాటు ఉండటానికి శాస్త్రీయంగా ఒక కారణం ఉంది. ఎవరైనా అధిక మోతాదులో చక్కెరను తిన్నప్పుడు వారి శరీరంలో జరిగే మార్పు ఏంటంటే చక్కెరను ఇష్టపడే బ్యాక్టీరియా సంఖ్య పెరుగుతుంది. క్రమక్రమంగా అది డైస్బియోసిస్‌గా మారుతుంది. అంటే మీ ఒంట్లో ఒక రకమైన బ్యాక్టీరియా పెంపొందుతుంది. ఆ బ్యాక్టీరియా చక్కరనే ఆహారంగా తీసుకుంటుంది. అందుకే మీ శరీరం కూడా చక్కెరనే కోరుకుంటుంది. ఈ కారణంగానే చక్కెర ఎక్కువ తినే అలవాటు ఉన్న వారు కూడా మద్యం తరహాలో చక్కెరకు బానిస అవుతుంటారు. అలా అధిక మొత్తంలో తినే చక్కర అనేక రకాలుగా మీ శరీరానికి హాని చేస్తుంది. ఉదాహరణకు, శరీరంలో కొవ్వు పెరగడం, స్థూలకాయం రావడం, మధుమేహం రావడం, దంతాల్లో పుప్పి తయారవడం లాంటి ఎన్నో సమస్యలకు ఇది మూల కారణం అవుతుంది.

# పుట్టగొడుగులతో ఎముకలకు బలం



పుట్టగొడుగులు..శరీరానికి ఎన్నో పోషకాలను అందించడమే కాకుండా ఎన్నో రకాల వ్యాధులను దూరం చేస్తాయి. ఇందులో ఎన్నో రకాలు పోషకాలు, విటమిన్లు మరియు ఖనిజాలు పుష్కలంగా ఉంటాయి. మష్రూమ్స్ ను ఎక్కువగా కూర వండుకుంటారు.

**పుట్టగొడుగుల ప్రయోజనాలు:** బరువు తగ్గాలనుకునేవారు పుట్టగొడుగలను డైట్ లో చేర్చుకోండి. వీటిని తీసుకుంటే కొన్ని రోజుల్లోనే మీకు మార్పు కనిపిస్తుంది.

పుట్టగొడుగులు తినడం వల్ల మెదడు ఆరోగ్యం మెరుగుపడుతుంది. అంతే కాకుండా మీరు చురుగ్గా ఆలోచించగలుగుతారు.

పుట్టగొడుగుల?లో పొటాషియం అధికంగా ఉంటుంది. ఇది బీపీని కంట్రోల్ చేయడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అంతేకాకుండా రక్త ప్రసరణ సరిగ్గా జరిగేలా సహాయ పడుతుంది.

మష్రూమ్స్ యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. దీనిని తీసుకోవడంలో మీ రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

మష్రూమ్స్ లో యాంటీయాక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి రొమ్ము క్యాన్సర్ బారిన పడకుండా అడ్డుకుంటాయి. అంతేకాకుండా మిమ్మల్ని ఆరోగ్యంగా ఉంచేలా చేస్తాయి.

పుట్టగొడుగులలో ఎర్గోథియోనిన్ మరియు గ్లుటాతియోన్ అనే రెండు యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. వీటిని తినడం వల్ల మీకు అంతగా వృద్ధాప్యం రాదు.

పుట్టగొడుగులు గ్లుటామేట్ రిబోన్యూక్లియోటైడ్‌లను కలిగి ఉంటుంది. ఇది హార్ట్ ఎటాక్స్ రాకుండా మిమ్మల్ని కాపాడుతుంది.

మష్రూమ్స్ లో విటమిన్ డి ఎక్కువగా ఉంటుంది. ఇవి ఎముకలు బలపేతం చేయడంలో సహాయ పడుతుంది.

# రక్తపోటును అదుపులో ఉంచే నువ్వు గింజలు



ఇటీవలి కాలంలో దేశంలో డయాబెటిస్, అధిక రక్తపోటు, కొలెస్ట్రాల్ వంటి సమస్యలు ప్రధానంగా కన్పిస్తున్నాయి. ఈ సమస్యలన్నింటికీ కారణం నిత్యం తీసుకునే వివిధ రకాల ఆహార పదార్థాలే. ఇవి మన ఆరోగ్యంపై చెడు ప్రభావం చూపిస్తుంటాయి. అనారోగ్య సమస్యలకు కారణంగా మారుతాయి.

మనిషి ఆరోగ్యంగా ఉండాలంటే జీవన విధానం, ఆహార పదార్థాలు అన్నీ సక్రమంగా ఉండాలి. లేకపోతే వివిధ రకాల అనారోగ్య సమస్యలు బాధిస్తాయి. చెడు ఆహారపు అలవాట్ల కారణంగా తక్కువ వయస్సుకే అధిక రక్తపోటు వంటి సమస్యలు ఉత్పన్నమౌతాయి. అధిక రక్తపోటు అనేది చాలా ప్రమాదకరమైంది. సకాలంలో రక్తపోటును నియంత్రించలేకపోతే గుండెపోటు, కొరోనరీ ఆర్టరీ డిసీజెస్ లేదా ట్రిపుల్ వెస్సెల్ డిసీజ్ వంటి వ్యాధులకు దారి తీస్తుంది. ఈ పరిస్థితి చాలా ప్రమాదకరమైంది. తగిన సమయంలో పరిష్కరించకపోతే మూల్యం చెల్లించుకోవల్సి వస్తుంది.

నువ్వు గింజలను ప్రతిరోజూ క్రమ పద్ధతిలో సేవిస్తే అధిక రక్తపోటు సమస్య చాలా సులభంగా తొలగిపోతుంది. రక్తపోటు నియంత్రణలో వచ్చేస్తుంది. నువ్వులను చాలా విధాలుగా సేవించవచ్చు. మార్కెట్‌లో లభించే కొన్ని రకాల బ్రెడ్స్‌లో నువ్వులుంటాయి. హైపర్ టెన్షన్ సమస్య చాలా సులభంగా పరిష్కారమౌతుంది.

అధిక రక్తపోటు సమస్యతో బాధపడేవారు వంటనూనె కూడా మార్చుకోవాలి. నువ్వుల నూనె చాలా మంచిది. నువ్వుల నూనెతో వంటలు వండితే ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఉండే న్యూట్రియంట్లు రక్తపోటును సులభంగా నియంత్రిస్తాయి.

చాలామంది రోజూ ఉదయం లేదా సాయంత్రం సలాడ్ సేవిస్తుంటారు. సలాడ్ ఆరోగ్యానికి చాలా మేలు చేకూరుస్తుంది. దీనివల్ల జీర్ణక్రియ అద్భుతంగా మెరుగుపడుతుంది. బరువు కూడా నియంత్రణలో ఉంటుంది. ఈ సలాడ్ నువ్వు గింజలతో కలిపి సేవిస్తే రక్తపోటు సమస్య కూడా తగ్గిపోతుంది.

# వేసవిలో విటమిన్ - డి లోపాన్ని అధిగమించే ఆహార పద్ధతులు




వేసవి వేడిమి నుంచి తప్పించుకోకపోతే చాలా సమస్యలు ఎదురౌతాయి. వేసవి కాలంలో ఇంటి నుంచి బయటకు రావడం మానేస్తుంటారు అందుకే. ఈ క్రమంలో శరీరంలో విటమిన్ డి లోపం ఏర్పడవచ్చు. అందుకే వేసవిలో కొన్ని ప్రత్యేకమైన పదార్థాలు సేవించడం ద్వారా విటమిన్ డి లోపాన్ని సరిచేయవచ్చంటున్నారు.

మనిషి శరీర నిర్మాణంలో విటమిన్ డి అత్యంత కీలకమైంది. విటమిన్ డి కారణంగానే శరీరంలో ఎముకలు పటిష్టంగా ఉంటాయి. అంతేకాకుండా అలసట రాకుండా నివారిస్తుంది. విటమిన్ డి లోపముంటే చిన్న చిన్న పనులకే అలసట, నీరసం ఆవహిస్తుంది. ఎముకలు సైతం బలహీనమౌతుంటాయి. విటమిన్ - డి లోపమున్నప్పుడు ముఖ్యంగా డైట్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాల్సి ఉంటుంది. విటమిన్ డి లోపాన్ని పూర్తి చేసేది సూర్య రశ్మి మాత్రమే. అయితే ఇది సాధ్యం కానప్పుడు కొన్ని ప్రత్యేక పదార్థాలు తీసుకోవడం ద్వారా విటమిన్ డి లోపాన్ని సరిచేయవచ్చు.

పాలలో కాల్షియం మోతాదు ఎక్కువగా ఉంటుంది. అంతే కాకుండా విటమిన్ డి కూడా కావల్సినంతగా లభిస్తుంది. రోజూ క్రమం తప్పకుండా పాలు తాగడం వల్ల కాల్షియం తో పాటు శరీరానికి కావల్సి నంతగా విటమిన్ డి దొరుకు తుంది. అందుకే విటమిన్ డి లోపాన్ని సరిచేసేందుకు పాల ఉత్పత్తులు తప్పకుండా అవసరమౌతాయి.

విటమిన్ డి లభించే మరో ప్రధానమైన ఆహారం మష్రూం. శాకాహారులు విటమిన్ డి లోపాన్ని సరిచేసుకోవాలంటే మష్రూంకు మించింది లేదు. మష్రూం అనేది కాల్షియం, విటమిన్ డికు ప్రధాన ఆధారం. వారంలో కనీసం 2-3 సార్లు మష్రూం తినడం వల్ల విటమిన్ డి లోపం తలెత్తదు.

**గుడ్లు:** విటమిన్ డి లోపాన్ని సరిచేసేందుకు బ్రేక్‌ఫాస్ట్‌లో గుడ్లు తప్పకుండా తీసుకోవల్సి ఉంటుంది. వాస్తవానికి వేసవిలో గుడ్లు తక్కువగా తీనాల్సి వస్తుంది. కానీ ఆరోగ్యంగా ఉండేందుకు, విటమిన్ డి లోపం దూరం చేసేందుకు రోజూకు ఒక బాయిల్డ్ ఎగ్ ఉదయం బ్రేక్‌ఫాస్ట్‌లో తీసుకుంటే మంచి ఫలితాలుంటాయి. దీనివల్ల కాల్షియం, ఐరన్, విటమిన్ డి మూడూ లభ్యమౌతాయి.

# పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభించిన మంత్రి అమర్నాథ్



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** రాష్ట్రంలోని విద్యా వైద్య రంగాలను సంపూర్ణంగా అభివృద్ధి చేసి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి చరిత్ర సృష్టించారని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్నాథ్ అన్నారు. వైసీపీ పార్లమెంటరీ పరిశీలకులు దాడి రత్నాకర్ ఆధ్వర్యంలో పట్టణంలోని అరుంధతి నగర్‌లో కోటి పది లక్షల రూపాయలతో నిర్మించిన వైయస్సార్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంత్రి అమర్నాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి మాట్లాడుతూ స్వతంత్ర భారతదేశ చరిత్రలో విద్య వైద్య రంగాలను అనూహ్యస్థాయిలో తీర్చిదిద్దిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిదే అని అన్నారు. గతంలో మన రాష్ట్రాన్ని అనేక మంది ముఖ్యమంత్రులు పరిపాలించారు. విద్యా, వైద్యాన్ని మెరుగుపరుస్తామని మాటలు చెప్పారు కానీ చేతల్లో చూపించలేకపోయారని అమర్నాథ్ అన్నారు. అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాలలో సుమారు 15 వేల కోట్ల రూపాయలతో హెల్త్ సెంటర్లు, ఏరియా ఆసుపత్రులు జిల్లా ఆస్పత్రిలో అభివృద్ధి చేశారని ఆయన చెప్పారు. వైద్య ఆరోగ్య శాఖలో సుమారు 28 వేల మందికాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించిన ఘనత కూడా జగన్మోహన్ రెడ్డికే దక్కుతుంది అన్నారు. 2019 సంవత్సరం నాటికి రాష్ట్రంలో కేవలం 11 మెడికల్ కళాశాలలు మాత్రమే ఉన్నాయని, జగన్ మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన నాలుగు సంవత్సరాలలో 17 సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులతో కూడిన మెడికల్ కళాశాలలను 8500 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్నారని మంత్రి అమర్నాథ్ పేర్కొన్నారు. భారతదేశంలో మరెక్కడా లేని విధంగా ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌ని తీసుకువచ్చి పేదవాడి ఆరోగ్యాన్ని కాపాడే బాధ్యతను తన భుజాన వేసుకున్నారని మంత్రి చెప్పారు. అదేవిధంగా రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్థాయిలో తీర్చిదిద్దుతున్నామని, విద్యార్థులు బాగా చదువుకొని దేశ భవిష్యత్తును మారుస్తారన్న నమ్మకంతో సీఎం జగన్మోహన్ రెడ్డి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని అమర్నాథ్ చెప్పారు. గతంలో ఎన్నడూ లేని విధంగా 1500 కోట్ల రూపాయలకు ఖర్చు చేసి మధ్యాహ్న భోజన పథకాన్ని మరింత నాణ్యతగా తయారు చేశారని ఆయన చెప్పారు. 8 నుంచి 10వ తరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను బోధించేందుకు ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ట్యాబులు కూడా అందజేస్తున్నారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమాలన్నీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఓట్ల కోసం చేయడం లేదని అమర్నాథ్ చెప్పారు. రాష్ట్రాన్ని ఇన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నా చంద్రబాబు నాయుడుకి కనిపించడం లేదని అయిన అనకాపల్లి పర్యటనకు వచ్చినప్పుడు తమ ప్రభుత్వంపై చేసిన విమర్శలను చూసి ప్రజలు నవ్వుకున్నారని అమర్నాథ్ అన్నారు. అనకాపల్లి పట్టణంలో రోడ్లను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసినప్పటికీ అవి చంద్రబాబు నాయుడు కళ్ళకు కనిపించకపోవడం దురదృష్టం అని అన్నారు.



ప్రజల కోసం పనిచేస్తున్న జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ గెలిపించాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ఓట్లు అడగడానికి వెళ్ళినప్పుడు అభివృద్ధి చేస్తానని చెప్పి చేయకుండా జనాన్ని మోసగించిన చంద్రబాబును, అభివృద్ధి చేసి చూపించిన జగన్ మోహన్ రెడ్డిని ఒకసారి గుర్తు తెచ్చుకొని జగన్ మోహన్ రెడ్డి చేసిన మేలును గుర్తుంచుకొని ఓటు వేయాలని అమర్నాథ్ విజ్ఞప్తి చేశారు. అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం పరిశీలకులు దాడి రత్నాకర్ మాట్లాడుతూ పేదవాడి ఇంటి వద్దకే వైద్యులను పంపించే ప్రక్రియ జగన్ మోహన్ రెడ్డి హయాంలోనే జరుగుతుందని చెప్పారు. అనకాపల్లి పట్టణాన్ని ఇప్పటికే అనేక విధాలుగా అభివృద్ధి చేశామని, జగన్మోహన్ రెడ్డి సేవలను గుర్తించుకొని వైసిపి ప్రభుత్వాన్ని తిరిగి అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత ప్రజలపై ఉందని విజ్ఞప్తి చేశారు. ముఖ్య అతిథులుగా వైఎస్ఆర్ సిపి సీనియర్ నాయకులు దాడి జైవీర్, 80వ వార్డు కార్పొరేటర్ కొణతాల నీలిమ, భాస్కర్, 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మి సౌజన్య, రాంబాబు , వై. సి. పి నాయకులు, కార్యకర్తలు, వాలంటీర్లు, గృహసారధులు పాల్గొన్నారు.

## 12 వ వార్డులో జగనన్న విద్యా కానుక పంపిణీ



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** జీవీఎంసీ 12వ వార్డు పెదగదిలి ప్రాంతంలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినీ, విద్యార్థులకు జగనన్న విద్యా కానుక స్థానిక వార్డు కార్పొరేటర్ అక్కరమాని రోహిణీరామన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈ తరంలో ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో కూడా ఉన్నత విద్య, వసతులు, విద్యార్థులకు స్కూల్ యూనిఫామ్, పుస్తకాలు, బూట్లు, నాణ్యమైన భోజనం పెడుతున్న ఏకైక ప్రభుత్వం మన వైఎస్ఆర్ సిపి ప్రభుత్వం అన్నారు. అనంతరం విద్యార్థులకు విద్యా కానుక పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, వైఎస్ఆర్ సిపి నాయకులు సత్తి మందారెడ్డి, పాపారావు, రాజు, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగ దుర్గమ్మ 20వ వార్షికోత్సవం



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక ఎన్టీఆర్ మార్కెట్ యార్డులోనున్న శ్రీ నాగదుర్గమ్మ 20వ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు, అలంకరణ చేశారు. అనకాపల్లి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రవికుమార్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పలక యశోద, వైసిపి యువనేత పలక రవి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఇంకా అమ్మవారిని దర్శించుకున్న వారిలో బెల్లం వర్తకులు కర్రి సన్యాసి నాయుడు, మళ్ల సురేంద్ర ఉన్నారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బుద్ధనాగేశ్వరరావు, సెక్రెటరీ పాలమర శెట్టి కాళిదాస్, కోశాధికారి దాడి పరదేశి నాయుడు, కొలగార్ల సంఘం, గుమస్తాల సంఘం, కార్మికుల సంఘం, శ్రీ కనకదుర్గమ్మ కమిటీ, ఎన్టీఆర్ బెల్లం మార్కెట్ కార్మిక వర్గాలు, ప్రజలు పాల్గొన్నారు.

## విద్యారంగాల్లో విప్లవాత్మక మార్పులు

**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్.జగన్‌మోహన్‌రెడ్డి ముందు చూపుతో విద్యారంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. ఆర్డీవో కార్యాలయ సమావేశ మందిరంలో జగనన్న ఆణిముత్యాల కార్యక్రమంలో భాగంగా నియోజకవర్గంలో పదో తరగతి, ఇంటర్ ఫలితాల్లో అత్యధిక మార్కులు తెచ్చుకున్న విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో ప్రవేశపెట్టిన పథకాల వల్ల విద్యార్థుల భవిష్యత్ ఆశాజనకంగా ఉందన్నారు. అమ్మఒడి, జగనన్న విద్యాదీవెన, జగనన్న వసతి దీవెన, జగనన్న విద్యాకానుక, నాడు-నేడు ద్వారా పాఠశాలల అభివృద్ధి వంటి ఎన్నో కార్యక్రమాలను ప్రవేశపెట్టి విద్యావ్యవస్థలో కీలక మార్పులు తీసుకువచ్చారన్నారు. కార్పొరేట్ పాఠశాలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో జయరాం, మున్సిపల్ చైర్ పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మీ, వైస్ చైర్మన్లు కోనేటి రామకృష్ణ, తమరాన అప్పలనాయుడు, ఎంఇఒ సాయిశైలజ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రావికమతంలో జరుగుతున్న ప్రధాన రహదారి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**రావికమతం, (విశాఖ సమాచారమ్):** రావికమతం మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ నుండి గజాల కట్టు వరకు తారు రోడ్డు పనులు ప్రారంభించారు. ఈ పనులను చోడవరం శాసనసభ్యులు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా పనులు నిర్వహిస్తున్న ఉద్యోగస్తుల్ని పిలిచి కాంట్రాక్టర్లకు సూచనలు చేశారు. ఎక్కడా కూడా పనుల్లో నాణ్యతాలోపం కనిపించకూడదని సరైనటువంటి రహదారుల నిర్మాణంలో జాగ్రత్త వహించాలని ఎప్పటికప్పుడు క్వాలిటీ-చెక్ చేసుకుంటూ ఉండాలని, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. రోడ్డు పనులు చాలా కాలంగా ప్రారంభమై అసంపూర్తిగా ఉన్నాయని స్థానికులు పలు విమర్శలు చేస్తున్న నేపథ్యంలో రోడ్డు పనులు ప్రారంభించడం వల్ల స్థానికుల ప్రస్తుతం హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం రాక ముందే రహదారి పనులు పూర్తిస్థాయిలో జరగాలని స్థానికులు కోరుకుంటున్నారు.

## 62 ఏళ్ల వయస్సులో తండ్రైన వ్యక్తి

### ఒకే కాన్పులో ముగ్గురు జననం



దాదాపు ప్రతి మహిళకు తల్లి కావాలనే కోరిక ఉంటుంది. అలాగే ప్రతి పురుషుడికి తండ్రి కావాలనే ఆశ ఉంటుంది. అయితే కొంత మందికి పిల్లలు ఆలస్యంగా పుడతారు. అయితే వీరు పిల్లలు కావాలని అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. ఆస్పత్రుల చుట్టు తిరుగతుంటారు. ఎప్పటికైనా తండ్రి కావాలనే ఆశతో ఉంటారు. ఇలా ఓ వ్యక్తి వృద్ధప్యంలో తండ్రయ్యాడు. అతను 62 ఏళ్ల వయస్సులో జాక్ పాట్ కొట్టాడు. ఒకేసారి ముగ్గురి పిల్లలకు తండ్రయ్యాడు. ఈ ఘటన మధ్యప్రదేశ్ లోని సత్నా జిల్లాలో జరిగింది.

పెళ్లైన 6 ఏళ్లకు తన రెండో భార్య ఒకే కాన్పులో ముగ్గురు శిశువులకు జన్మనిచ్చింది. మధ్యప్రదేశ్‌కు చెందిన గోవింద్ కుష్వాహాకు భార్య కస్తూర్బా ఉంది. వీరికి ఓ కుమారుడు ఉన్నాడు. అయితే 11 ఏళ్ల క్రితం వీరి కుమారుడు రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో అప్పటి నుంచి గోవింద్ కుష్వాహా సంతానం కోసం ప్రయత్నిస్తున్నాడు. అయితే భార్య కస్తూర్బా గర్భం దాల్చే అవకాశం లేకపోవడంతో ఆమె రెండో పెళ్లికి భర్త గోవింద్‌ను ఒప్పించింది.

ఆరేళ్ల క్రితం గోవింద్ హీరాబాయి అనే మహిళను పెళ్లి చేసుకున్నాడు. అతర్‌బేదియా ఖుర్ద్ గ్రామంలో నివాసం ఉంటున్న గోవింద్ కుష్వాహా రెండో భార్య 42 ఏళ్ల హీరాబాయి కుష్వాహా ఈ బిడ్డలకు జన్మనిచ్చింది. హీరా బాయి, నవజాత శిశువులను జాగ్రత్తగా చూసుకుంటున్న అతని మొదటి భార్య కస్తూర్బా బాయి ఆనందం వ్యక్తం చేసింది. 62 ఏళ్ల వయస్సులో గోవింద్‌కు ముగ్గురు పిల్లలు ఒకేసారి పుట్టడంతో ఈ వార్త స్థానికంగా వైరల్‌గా మారింది.

రెండు నెలల క్రితం రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్‌లో ఓ మహిళకు ఒకే కాన్పులో నలుగురు పిల్లలు జన్మించారు. గంబీరావుపేట మండలం సముద్రలింగాపూర్‌కు చెందిన గొట్టుముక్కల లావణ్య అనే మహిళకు రెండో కాన్పులో నలుగురు పిల్లలు జన్మించారు. ఈ మహిళకు మొదటగా బాబు, తర్వాత పాప, బాబు, బాబు మొత్తం నలుగురు పిల్లలు పుట్టారు. ఆ తర్వాత జగిత్యాల జిల్లా కోరుట్లలో ఓ మహిళ ఒకే కాన్పులో ముగ్గురు శిశువులకు జన్మనిచ్చింది.

## ఇక యూపీ జైళ్లలో పెను మార్పులు- యోగీ ఆదిత్యనాథ్ కీలక నిర్ణయం



యూపీలో వరుసగా రెండోసారి అధికారంలోకి వచ్చాక పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న సీఎం యోగీ ఆదిత్యనాథ్ రాష్ట్రంలో శాంతిభద్రతలతో పాటు నేరస్తుల విషయంలోనూ కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఇదే క్రమంలో యోగీ తాజాగా మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ముఖ్యంగా నేరస్తులతో యూపీ జైళ్లు నింపేస్తున్న యోగీ ఇప్పుడు వాటి విషయంలో మరో నిర్ణయం తీసుకున్నారు. తాజాగా జరిగిన జైళ్ల శాఖ సమీక్షలో యోగీ కీలక ఆదేశాలు ఇచ్చారు.

ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఉన్నత స్థాయి సమావేశంలో జైళ్ల పరిస్థితిని సమీక్షించారు. జైళ్లలో చేపట్టాల్సిన సంస్కరణలకు సంబంధించి రోడ్ మ్యాప్ ఇచ్చారు. జైళ్లను 'సుధార్ ఘర్' (సంస్కరణ గృహాలు)గా మార్చాల్సిన అవసరాన్ని అధికారులకు గుర్తుచేశారు. అలాగే రాష్ట్ర కొత్త జైలు చట్టం తయారీకి సంబంధించి ఆదేశాలు జారీ చేసినట్లు ప్రభుత్వం ఓ అధికారిక ప్రకటనలో తెలిపింది.

యూపీలో జైళ్లను సంస్కరణ కేంద్రాలుగా మార్చాలని, ఇందుకోసం అవసరమైన ప్రతి చర్యా తీసుకోవాలని యోగీ ఆదిత్యనాథ్ అధికారుల్ని ఆదేశించారు. ఖైదీల భద్రత అంచనా, ఫిర్యాదుల పరిష్కారం, జైలు అభివృద్ధి మండలి, ఖైదీల పట్ల ప్రవర్తనలో మార్పు, మహిళా ఖైదీలకు, ట్రాన్స్ జెండర్లకు ప్రత్యేక వసతి కల్పించడం వంటి ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.

ప్రస్తుతం జైళ్లలో పెడుతున్న ఖైదీలకు 1894 జైళ్ల చట్టం, 1900 నాటి ఖైదీల చట్టం అమలు చేస్తున్నారు. ఈ రెండు చట్టాలు స్వాతంత్ర్యానికి పూర్వం నుండి అమల్లో ఉన్నాయి. ఇవి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా లేవన్నారు.

ముఖ్యంగా 1894 నాటి జైళ్ల చట్టం లక్ష్యం నిర్బంధంలో ఉన్న నేరస్థులపై క్రమశిక్షణ, నియంత్రణను కొనసాగించడం అయితే యూపీ సర్కార్ సంస్కరణ, పునరావాసంపై దృష్టి పెట్టాలని యోగీ ఆదేశించారు. భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని కొత్త చట్టాలను అమలు చేయడం తక్షణావసరమని యోగీ వెల్లడించారు. తాజాగా కేంద్రం మోడల్ జైలు చట్టం-2023ని ఇటీవల రూపొందించింది. ఖైదీల సంస్కరణ, పునరావాసం దృష్ట్యా ఈ మోడల్ చట్టం చాలా ఉపయోగకరంగా ఉందని యోగీ తెలిపారు. దీని ప్రకారం రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలో కొత్త జైలు చట్టం తయారు చేయాలని నిర్ణయించారు.


ఈ మేరకు కొత్త జైలు మాన్యువల్‌కు యూపీ మంత్రివర్గం ఇటీవల ఆమోదం తెలిపింది. జైలు సంస్కరణల్లో భాగంగా ఇదో గొప్ప ప్రయత్నమని యోగీ ఆదిత్యనాథ్ తెలిపారు. జైళ్లను పునరావాసానికి మెరుగైన కేంద్రాలుగా ఏర్పాటు చేసేందుకు గట్టి కృషి చేయాలని అధికారుల్ని యోగీ కోరారు. ఈ దిశలో "ఓపెన్ జైలు" ఏర్పాటు ప్రయోగం కూడా ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. ప్రస్తుతం లక్నోలో సెమీ ఓపెన్ జైలు మాత్రమే ఉంది.

## కళ్యాణ మండపానికి శంకుస్థాపన చేసిన గొర్లి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** మండలంలో గల వెంకుపాలెంలో 80 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి అనకాపల్లి ఎంపీపీ గొర్లె సూరిబాబు శంకుస్థాపన చేశారు. మంత్రి గుడివాడ అమర్నాథ్ నాయకత్వంలో సి ఎస్ ఆర్ గ్రాండ్ నుండి అరబిందో కంపెనీ నుండి కళ్యాణమండపాలకి ఎనబై లక్షల రూపాయలు మంజూరు చేయించారు. అరబిందో కంపెనీ అధికారులకు, అలాగే కళ్యాణ మండపానికి నిధులు మంజూరు చేయించిన మంత్రి అమర్నాథ్‌కు గ్రామ ప్రజలు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుకున్నారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాపేటి నాగేశ్వరరావు, ఎంపీటీసీలు రాపేటి వెంకటేష్, వైఎస్సార్సీపీ నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీస్‌లో ఘోర పడవ ప్రమాదం.. 78 మంది మృతి



గ్రీస్‌లో జరిగిన ఘోర పడవ ప్రమాదంలో 78 మంది చనిపోయారు. అయితే చాలా మంది గల్లంతయ్యారు. వారి కోసం గాలిస్తున్నారు. గ్రీస్ నైరుతి తీరానికి దాదాపు 50 నాటికల్ మైళ్ల దూరంలో పడవ బోల్తా పడిన ప్రాంతంలో కోస్ట్ గార్డులు గాలిస్తున్నారు. ఓ పడవలో శరణార్థులు లిబియా నుంచి ఇటలీ వెళ్తున్న క్రమంలో గ్రీస్ సముద్రతీరంలో పడవ బోల్తా పడింది. గ్రీస్ కోస్ట్ గార్డులు ఇప్పటికి 104 మందిని రక్షించారు.

ప్రమాదం జరిగిన సమయంలో పడవలో 750 మంది ప్రయాణిస్తున్నారు. 104 మందిని రక్షించగా 78 మంది ప్రాణాలు కోల్పోయారు. 182 మంది పోను 550 మందికిపైగా గల్లంతైనట్లు తెలుస్తోంది. ఈ పడవలో 100 మంది చిన్నారులు కూడా ప్రయాణించినట్లు తెలుస్తోంది. గల్లంతు అయిన వారు బతికే అవకాశం లేదని కోస్ట్ గార్డులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో మరణాల సంఖ్య 600 దాటే అవకాశం ఉందని ఓ వైద్యుడు తెలిపారు.

మామూలుగా చేపలు పట్టే పడవల్లో 500 నుంచి 700 ప్రయాణిస్తారని ఓ అధికారి తెలిపారు. అయితే ఇలాంటి పడవల్లో ప్రయాణించడం చాలా ప్రమాదకరమని పేర్కొన్నారు. ఈ ప్రమాదంలో బయటపడిన వారు ఈజిప్టు, సిరియా, పాకిస్థాన్, అఫ్ఘానిస్థాన్, పాలస్తీనాకు చెందిన పౌరులు ఎక్కువగా ఉన్నట్లు స్థానిక మీడియా తెలిపింది.

ఈ ఘోర ప్రమాదానికి సంతాపంగా గ్రీస్ ప్రభుత్వం 3 రోజుల పాటు సంతాప దినాలు ప్రకటించింది. ఈ ప్రమాదంలో నెదర్లాండ్స్‌కు చెందిన ఒక సిరియన్ వ్యక్తి తన భార్య, బావ తప్పిపోయినట్లు చెప్పాడు. "అధికారులు సముద్రంలో వారి మృతదేహాలను వెతుకుతున్నారు. వారు ఆసుపత్రులలో చూస్తున్నారు, వారు మృతదేహాల మధ్య, ప్రాణాలతో ఉన్న వారి మధ్య చూస్తున్నారు" అని కస్సం అబోజీద్ అనే వ్యక్తి చెప్పాడు.

ఆసియా దేశాల్లో సంక్షోభం, హింస కారణంగా చాలా మంది పొట్టచేత పట్టుకుని యూరప్ దేశాలకు వలస వెళ్తున్నారు. ఇలా వలస వెళ్లేవారికి గ్రీస్ దేశం యూరప్ యూనియన్ లోకి గేట్‌వే గా మారింది. భారీ గాలులు వీయడంతో పడవ బోల్తా పడినట్లు చెబుతున్నారు.

# ప్రాధాన్యత పై పనులను పూర్తి చేయాలి



**విజయనగరం:** నాడు నేడు క్రింద ఆసుపత్రుల అభివృద్ధికి మంజూరైన పనులను వేగంగా పూర్తి చేసి సంబంధిత వైద్యులకు అప్పగించాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. అందుబాటు లో నున్న నిధులకు తగ్గట్టుగా పనులకు ప్రాధాన్యతనిచ్చి అత్యంత అవసరమైన వాటిని ముందుగా పూర్తి చేయాలన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో పి.హెచ్.సి , ఏరియా ఆసుపత్రి, వైద్య కళాశాల పనుల పై ఇంజనీరింగ్ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. పి హెచ్ సి , ఏరియా ఆసుపత్రుల మరమ్మత్తులకు కేటాయించిన నిధులు అందుబాటు లో ఉన్నాయని, లేబర్ ప్రణాళిక వేసుకొని, సిమెంట్, ఇతర సామగ్రిని ఏర్పాటు చేసుకోవలని తెలిపారు. ఓ.పి నడపడానికి వీలుగా తొలుత ఎక్విప్మెంట్, లేబ్, టాయిలెట్స్, విద్యుత్, ఆసుపత్రులకు వాహనాలు వెళ్ళుటకు అప్రోచ్ రహదారులు తప్పకుండా ఉండాలని న్నారు. వచ్చే నెల లోగా ఈ వసతులను పూర్తి చేయాలన్నారు. మరమ్మత్తులు , నిర్మాణాలు పూర్తి అయిన వాటిని వెంటనే ప్రారంభించాలని , ప్రహరి గోడలు పూర్తి కాలేదని ప్రారంభాలు పెండింగ్ ఉంచకూడదని అన్నారు. అదే విధంగా బిల్లులను కూడా వెంటనే అప్లోడ్ చేయాలనీ అన్నారు. ఇటీవల తన పర్యటనలో భాగంగా రామభద్రాపురం పి.హెచ్. సి తనిఖీ చేయడం జరిగిందని, అయితే అక్కడ లేబర్ రూమ్ లో రున్నింగ్ టాయిలెట్ లేదని, టాయిలెట్ కు తలుపు లేదని, కనేసం లైట్ కూడా లేదని, ఇలా అయితే సర్జరీ లు జరిగేదేలా అని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఏ ఏ పనులకు ప్రాధాన్యత ఇవ్వాలో ఇంజనీరింగ్ అధికారులకు కనీస పరిజ్ఞానం ఉండాలన్నారు. ఆర్ అండ్ బి ఎస్ ఈ, ఈ ఈ లు వారం లోగా అన్ని పనులను వ్యక్తిగతంగా తనిఖీ చేయాలన్నారు. కనీస అవసరాలకు ప్రాధాన్యత నిచ్చి పనులు వేగంగా జరగాలన్నారు. వెళ్ళే ముందు సంబంధిత వైద్యునికి సమాచారం ఇవ్వాలని, వైద్యునితో కలసి నిదులెంత ఉన్నది, ఆ నిధులతో ఏ ఏ పనులు చేపట్టవచ్చో చర్చించుకొని చేపట్టాలన్నారు. మెడికల్ కళాశాల పనుల పై సమీక్షిస్తూ పెయింటింగ్ వేయుటకు పెయింటర్లను సంఖ్య పెంచాలని, అదే విధంగా మేషన్స్ సంఖ్య కూడా పెంచాలని, త్వరగా ముగింపు పనులను పూర్తి చేయాలనీ ఆదేశించారు. వచ్చే సమావేశానికి అర్బన్ హెల్త్ క్లినిక్స్ పై కూడా సమీక్షించడం జరుగుతుందని, మున్సిపల్ అధికారులు కూడా హాజరు కావాలని అన్నారు.

ఈ సమావేశం లో డి.సి.హెచ్.ఎస్ డా. గౌరీ శంకర్, ఎస్.ఈ ఆర్ అండ్ బి విజయరత్నం, ఈ ఈ వెంకటరమణ, ఏ.పి.ఎం.ఎస్.ఐ.డి.సి ఈ ఈ ప్రసాద్, డి.ఈ లు, ఏ.ఈ లు హాజరైనారు.

# పరవాడ సబ్ స్టేషన్ కెపాసిటీ పెంచాలి!



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** మండల కేంద్రమైన పరవాడ సబ్ స్టేషన్ యొక్క కెపాసిటీని ఏపీఈపీడీసీఎల్ అధికారులు స్పందించి 500 మెగా వాట్స్ ను 800మెగా వాట్స్ కు మార్పు చేయాలని తరచూ లో వోల్టేజ్ వల్ల కరెంటు కోతలతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు వియ్యపు చిన్న అంటున్నారు. శుక్రవారం స్థానిక సబ్ స్టేషన్ ను పరిశీలించి పవర్ కట్ యొక్క కారణాలను ఏఈ సాయి ని అడిగి తెలుసుకున్నారు. తక్షణమే సంబంధిత అధికారులు ప్రజల యొక్క అవస్థలను దృష్టిలో పెట్టుకొని ట్రాన్స్ ఫార్మర్ లు మార్పు. చెయ్యాలని కోరారు. వీరితోపాటు ఇల్లపు ప్రవీణ్ గంగాధర్ పాల్గొన్నారు.

# ఆకాశంలో అద్భుతం: ఒకే వరుసలో ఐదు గ్రహాలు




అంతరిక్షంలో అద్భుతం జరుగుతుందంటే అందరి కళ్లు ఆకాశం వైపే ఉంటాయి. గ్రహణాలు వచ్చిన సమయంలో, గ్రహాలు భూమికి అత్యంత దగ్గరగా వచ్చిన సమయంలో ఇటు శాస్త్రవేత్తలు అటు సామాన్య ప్రజల దృష్టి అంతా ఆరోజు ఆకాశం వైపే ఉంటుంది. తాజాగా అలాంటి ఘటనే శనివారం ఆవిష్కృతం అవుతుంది. ఈ వీకెండ్‌లో నింగిలో మరో అద్భుతం కనువిందు చేయనుంది.

ఈ శనివారం అంటే 17 జూన్ 2023న ఆకాశంలో అద్భుతం కనువిందు చేస్తుంది. బుధుడు, వరుణుడు, బృహస్పతి, ఇంద్రుడు, శని గ్రహాలు మొత్తం ఐదు ఒకే వరుసలో కనిపిస్తాయి. ఇది శనివారం వేకువజామునే అంటే సూర్యోదయంకు ఒక గంట ముందు నింగిలో కనువిందు చేస్తాయి.ఈ అద్భుత ఘట్టాన్ని ఎలాంటి పరికరాలు లేకుండానే నేరుగా కళ్లతో వీక్షించొచ్చని శాస్త్రవేత్తలు తెలిపారు.

అయితే నెప్ట్యున్, యురేనస్ గ్రహాలను చూడాలంటే మాత్రం టెలిస్కోప్ లేదా బైనాక్యులర్ అవసరం అవుతుందని చెప్పారు. బృహస్పతి గ్రహంకు 7డిగ్రీల కింద యురేనస్ గ్రహం ఉండటం వల్ల అది నేరుగా కంటికి కనిపించదని శాస్త్రవేత్తలు చెప్పారు. ఇలా గ్రహాలన్నీ ఒకే రాశిలో ఉన్నప్పుడు ఒక క్రమంలో అమరిక జరుగుతుంది. ఇలా గ్రహాలు ఒకే వరుసలో రావడం చాలా అరుదుగా జరుగుతుందని చెప్పిన శాస్త్రవేత్తలు మళ్లీ ఇలాంటి సుందర దృశ్యం 2024 ఏప్రిల్ నెలలో ఆవిష్కృతం అవుతుందని పేర్కొన్నారు.

అప్పుడు 93 డిగ్రీల సెక్టార్‌లో గ్రహాలు ఒక క్రమంగా కనిపిస్తాయని ఆ సమయంలో మరింత దగ్గరగా వస్తాయని సైంటిస్టులు వెల్లడించారు. ఈ గ్రహాలను వీక్షించేందుకు శనివారం వేకువజామున అనువైన సమయం అని వివరించిన శాస్త్రవేత్తలు.. శని గ్రహం మాత్రం శుక్రవారం అర్థరాత్రి దాటి శనివారం రోజునే కనిపిస్తుందని చెప్పారు. ఈ గ్రహాలన్నీ ఒకే క్రమంలో కనిపించినప్పుడు గురుడు మేషరాశిలో,బుధుడు వృషభ రాశిలోకి ప్రవేశిస్తాయి.

ఇదిలా ఉంటే ఈ అద్భుత ఘట్టాన్ని వీక్షించేందుకు వాతావరణం కూడా సహకరించాల్సి ఉంటుందని నాసా పేర్కొంది. మంచి వ్యూ కోసం ఆకాశంలో మేఘాలు లేని ప్రాంతాన్ని ఎంచుకోవాలని సూచించింది. టెలిస్కోప్, బైనాక్యులర్స్ వెంట ఉంచుకోవడం మంచిదని వీటితో నెప్ట్యున్ , యురేనస్ గ్రహాలను వీక్షించొచ్చని వివరించింది.

# కవితా సంపుటి ఆవిష్కరించిన ఎంపీ సత్యవతి



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** స్థానిక వివేకానంద ఫంక్షన్ హాల్ లో ఇండియన్ హేకూ క్లబ్ మరియు అనకాపల్లి సాహిత్య మిత్రుల ఆధ్వర్యంలో జరిగిన రచయిత ఇమిడి శెట్టి చక్రపాణి గారు రచించిన నాణీలు- చక్రపాణీలు మరియు కలశం కవితా సంపుటుల పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ సత్యవతమ్మ ,డాక్టర్ విష్ణుమూర్తి దంపతులు పాల్గొన్నారు.ముందుగా ఎంపీ దంపతులచే పుస్తక ఆవిష్కరణ కార్యక్రమం జరిగినది. ఈ సందర్భంగా ఎంపీ సత్యవతి మాట్లాడుతూ డాక్టర్ చక్రపాణీ రచించిన ఈ రెండు పుస్తకాలను చాలా అద్భుతంగా రచించారని ఇందులో ఉన్న ఒక్కొక్క అంశము మనస్సుకు హత్తుకుని ఎంతో ఉల్లాసాన్ని ఇస్తుందని అన్నారు. అందరూ తప్పనిసరిగా పుస్తక పఠనం అలవర్చుకోవాలని తద్వారా మనము ఎంతో జ్ఞానాన్ని మానసిక వికాసాన్ని సంపాదించడం జరుగుతుందని తెలియజేశారు. గొంతుల రంగబాబు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సాహితీవేత్తలు డాక్టర్ తోలేటి పృథ్వీరాజ్ , మాధవి సనారా , రమణ, ప్రముఖ రచయితలు,అధిక సంఖ్యలో మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# నర్సీపట్నంలో ఈ-ఆటోలు ప్రారంభం



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** స్వచ్ఛ సంకల్పంతో మున్సిపాలిటీలో పారిశుధ్యం పనులలో ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు నేడు ప్రారంభిస్తున్న ఈ - ఆటోలు ఎంతగానో ఉపయోగపడతాయని నర్సీపట్నం ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్‌గణేష్ అన్నారు. క్లాప్ కార్యక్రమంలో భాగంగా చెత్తను తరలించే ఈ -ఆటోలను శుక్రవారం తహశీల్దార్ కార్యాలయం వద్ద గల వైయస్సార్ విగ్రహం వద్ద ఎమ్మెల్యే గణేష్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నర్సీపట్నం మున్సిపాలిటీలో పారిశుద్య పనుల నిమిత్తం క్లాప్ క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ ద్వారా మున్సిపాలిటీకి 10 ఇ-ఆటోలను ప్రభుత్వం సమకూర్చిందన్నారు. ఒక్కొక్క ఆటో 4లక్షల 10వేల 395 విలువ కలిగి ఉందని, మొత్తం 41లక్షల 3వేల 950ల విలువ అన్నారు. ఒక్కో ఇ-ఆటో ద్వారా 500 కేజీల చెత్తను తరలించనున్నారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డులకు ఈ ఆటోలను కేటాయించారన్నారు. ప్రతీ ఇంటి దగ్గర తడి చెత్త పొడి చెత్త, ప్రమాదకరమైన వ్యర్థాలను విడివిడిగా సేకరించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్ పర్సన్ సుబ్బలక్ష్మి, వైస్ చైర్మన్లు తమనార అప్పలనాయుడు, కోనేటి రామకృష్ణ, పార్టీ అధ్యక్షుడు ఏకాశివ, మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, మున్సిపల్ కమిషనర్ కనకారావు, శానిటరీ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న ఆణిముత్యాలు... ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే అదీప్



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వెన్నెల పాలెం ఎస్సీ కళ్యాణమండపంలో శుక్రవారం జరిగిన జగనన్న అణి ముత్యాలు కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా పెందుర్తి శాసనసభ్యులు అన్నంరెడ్డి అదీప్ రరాజు, ఎంపీపీ పైల వెంకట పద్మ లక్ష్మి శ్రీనివాసరావు , జడ్పీటీసీ పైల సన్యాసిరాజు పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పదవ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను మరింత ప్రోత్సహించడం కోసం సీఎం జగన్మోహన్ రెడ్డి ఆలోచనల నుండి వచ్చిందే ఈ 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమమని తెలిపారు. చదువులో ఎవరైతే చురుకుగా ఉంటారో వారిని మరింత ప్రోత్సహించాలన్నదే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశం అన్నారు. నియోజక వర్గ స్థాయిలో టెన్త్, ఇంటర్ లో ప్రతిభ చూపిన విద్యార్థుల ను 'జగనన్న అణిముత్యాలు'గా గుర్తించి వారికి బహుమతులు అందచెయ్యడం జరుగుతుంది అని తెలిపారు. పదవతరగతి లో ప్రతిభ చూపిన విద్యార్థులకు ప్రథమ బహుమతిగా రూ.15 వేలు, ద్వితీయ బహుమతి గా 10 వేలు, తృతీయ బహుమతి గా రూ.5 వేలు అందజేశారు. ఇంటర్ విద్యార్థులకు నాలుగు గ్రూపుల్లో నుండీ ప్రతిభ చూపిన విద్యార్థులుకు బహుమతులు ఒక్కొక్కరికీ రూ. 15 వేలు నగదు బహుమతిని అందజేసారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ లు బంధం నాగేశ్వరరావు, బూస అప్పలరాజు, మండల పార్టీ అధ్యక్షులు కోన రామరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి చుక్క రామునాయుడు , వెన్నెల పాలెం సర్పంచ్ వెన్నెల అప్పారావు, సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీడీవో , ఎంఈఓ, హెచ్‌ఎంలు, సచివాలయ వాలంటీర్లు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కూలీలు వేతనాలు పెంచాలి



నక్కపల్లి మండలం, ఉపమాక శివారు కొర్రవానిపాలెం గ్రామంలో ఉపాధి కూలీలతో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజు సమావేశం నిర్వహించారు, ఈసందర్భంగా ఎం.అప్పలరాజు మాట్లాడుతూ వ్యవసాయ పనులు లేని ఇటువంటి సమయంలో వ్యవసాయ కూలీలను ఆదుకుంటున్న ఈ చట్టానికి పూర్తి స్థాయిలో నిధులు కేటాయింపులు జరిపి వేతనం పెంచాలని డిమాండ్ చేశారు, ప్రస్తుతం జాబ్ కార్డుకు కేవలం 100 రోజులు మాత్రమే పని కల్పిస్తున్నారు ఇవి కూలీలకు సరిపోవడం లేదు అందువలన పనులు లేక తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి సంవత్సరానికి 200 రోజులు పని కల్పించాలని కోరారు, పెరిగిన ధరలకు అనుగుణంగా జీవించడానికి రోజు వేతనం కేరళా రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తున్న మాదిరిగా 600 రూపాయలు కూలీ చెల్లించాలని కోరారు, వేసవి అలవెన్సులు, పనిముట్లు కు అదనంగా గతంలో ఇచ్చే విధంగా డబ్బు లు ఇవ్వాలని కోరారు.ఈ పథకం ద్వారా కూలీల ను ఆదుకోవడానికి మరిన్ని సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు ఎం.నానాజీ తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 20న ఛలో విజయవాడను జయప్రదం చేయండి



**నర్సీపట్నం, (విశాఖ సమాచారమ్):** భవన నిర్మాణ కార్మికులు సమస్యలు పరిష్కారం చేయాలని ఈనెల 20న తలపెట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆంధ్రప్రదేశ్ భవన నిర్మాణ కార్మిక సంఘం(ఏఐటీయూసీ )అనకాపల్లి జిల్లా అధ్యక్షులు ఎల్‌వి.రమణ పిలుపునిచ్చారు. నర్సీపట్నంలో శుక్రవారం భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో చలో విజయవాడ కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దీర్ఘకాలికంగా నెలకొన్న భవన కార్మికుల సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించాలన్నదే తమ ఆకాంక్ష అన్నారు. ఏళ్ల తరబడి తమ సమస్యలు విన్నవించుకుంటున్నా ప్రభుత్వాలు పెడచెవిన పెట్టడం బాధాకరంగా ఉందన్నారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులో పెండింగ్‌లో ఉన్న క్లైమ్‌లను వెంటనే పరిష్కరించాలని, సంక్షేమ బోర్డు ద్వారా కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎం.రమణ, వై.గణేష్, నర్సింగరావు, రామకృష్ణ, శివ, రాజేష్, రాజు పాల్గొన్నారు.

# దేశానికి రెండో రాజధానిగా హైదరాబాద్: బీజేపీ సీనియర్ నేత!



దేశానికి రెండో రాజధాని గా హైదరాబాద్ ను చేయాలనే డిమాండ్లు గతం నుంచి వినిపిస్తున్న సంగతి తెలిసిందే. ఈ మేరకు రాజ్యాంగం లోనూ దేశానికి రెండో రాజధాని ఉండాలని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పేర్కొన్నారని గుర్తు చేస్తున్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విభజన జరిగినప్పుడు కూడా హైదరాబాద్ ను కేంద్రపాలిత ప్రాంతం చేయాలని.. దేశానికి రెండో రాజధానిగా ప్రకటించాలనే డిమాండ్లు వెల్లువెత్తాయి. అయితే అవి కార్యరూపం దాల్చలేదు.

అయితే అడపదడపా హైదరాబాద్ ను దేశానికి రెండో రాజధాని ని చేయాలనే డిమాండ్లు వినిపిస్తూనే ఉన్నాయి. ఈ నేపథ్యం లో బీజేపీ సీనియర్ నేత మాజీ గవర్నర్ సీహెచ్ విద్యాసాగర్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. భారత్ కు రెండవ రాజధానిగా హైదరాబాద్ అయ్యే అవకాశం ఉంది అంటూ కీలక వ్యాఖ్యలు చేశారు. కరీంనగర్ లో మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ దేశాని కి రెండో రాజధాని అవుతుందనే నమ్మకాన్ని ఆయన వ్యక్తం చేయడం విశేషం. దేశానికి రెండో రాజధాని ఉండాలని రాజ్యాంగంలో ఉందని విద్యాసాగర్ రావు తెలిపారు.

కాగా తెలంగాణ బీజేపీ లో ఎటువంటి ఇబ్బందులు లేవని.. ఒకవేళ ఉంటే వాటి విషయం అధిష్టానం చూసుకుంటుందని విద్యా సాగర్ రావు తెలిపారు. దేశం లో మరోసారి బీజేపీ గెలిచి ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని ధీమా వ్యక్తం చేశారు. నరేంద్ర మోదీ నాయకత్వం లోని ప్రభుత్వం మళ్లీ వస్తుందని ప్రజలు అదే కోరుకుంటున్నారని వెల్లడించారు.

కాగా గతంలో కూడా విద్యాసాగర్ రావు ఇటువంటి వ్యాఖ్యలే చేశారు. ఢిల్లీలో నెలకొన్న కాలుష్య పరిస్థితుల ను చూస్తుంటే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోరుకున్నట్లుగా హైదరాబాద్ దేశానికి రెండో రాజధాని అవుతుందేమోనని ఆయన వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే.

అయితే ఉత్తరాది పైన హిందీ పైన మాత్రమే మనసు ఉండే బీజేపీ దక్షిణాదిలో దేశానికి రెండో రాజధాని ఏర్పాటు చేస్తుందని ఎవరూ నమ్మడం లేదు. అయితే దక్షిణ భారతదేశం లో ఒక్క కర్ణాటకలో తప్ప మరే రాష్ట్రంలోనూ చెప్పుకోదగ్గ స్థాయిలో కూడా బీజేపీ లేదు. ఈ నేపథ్యంలో దక్షిణాది ప్రజల ను తమ వైపు తిప్పుకోవాలంటే హైదరాబాద్ ను దేశానికి రెండో రాజధానిగా చేసినా ఆశ్చర్యపోనవసరం లేదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

# కర్నూలు జిల్లాలో ఇంటి కోసం పునాదులు తవ్వుతుంటే...!

కర్నూలు జిల్లాలో ఓ ఇంటి కోసం పునాదులు తవ్వుతుంటే ఓ లోహపు పాత్ర బయటపడింది. అందులో పురాతన నాణేలు లభ్యమయ్యాయి. కర్నూలు జిల్లా హెూళగుంద మండలం ఎల్లార్తి గ్రామంలో నివసించే శరణ బసప్ప కొత్త ఇంటిని నిర్మించుకునే ప్రయత్నంలో పునాదులు తవ్విస్తున్నాడు. కొంత లోతుగా తవ్విన తర్వాత ఓ చిన్న బిందె వంటి పాత్ర కనిపించింది.

దీనిపై సమాచారం అందుకున్న అధికారులు శరణ బసప్ప ఇంటి వద్దకు వచ్చి ఆ బిందెను స్వాధీనం చేసుకున్నారు. ఆ బిందెలో ఏం ఉన్నాయో అని అందరూ ఆసక్తిగా చూశారు. అందులో బ్రిటీష్ పాలన కాలం నాటి వెండి, రాగి నాణేలు



కనిపించాయి. అవి 1897, 1900 సంవత్సరంలో ముద్రితమైన నాణేలు అని గుర్తించారు. వీటిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు.

# వైఎస్ వివేకా మర్డర్ కేసు గడువు లోపు తేలేనా?



దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర రెడ్డి తమ్ముడు మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసు లో నిందితుల రిమాండ్ ను కోర్టు మరోసారి పొడిగించింది. హత్య కేసు లో నిందితులైన ఎర్ర గంగిరెడ్డి సునీల్ యాదవ్ ఉమాశంకర్ రెడ్డి దేవిరెడ్డి శివశంకర్ రెడ్డి వైఎస్ భాస్కర్ రెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డిల రిమాండ్ ను జూన్ 30 వరకు పొడిగిస్తూ సీబీఐ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. అనంతరం విచారణ ను జూన్ 30కి వాయిదా వేసింది.

కాగా కోర్టు విచారణ నేపథ్యం లో చంచలగూడ జైలులో రిమాండ్ ఖైదీలు గా ఉన్న ఆరుగురు నిందితుల ను పోలీసులు జూన్ 16న సీబీఐ కోర్టులో హాజరుపరిచారు. విచారణ సందర్భంగా కోర్టు ఆరుగురి నిందితులకు రిమాండ్ పొడిగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

ఈ నేపథ్యంలో వివేకా హత్య కేసు విచారణ మరోసారి వాయిదా పడింది. దీంతో కోర్టులో నిందితుల ను హాజరుపర్చాక గంగిరెడ్డి సునీల్ యాదవ్ ఉమా శంకర్ రెడ్డి దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి వైఎస్ భాస్కర్ రెడ్డి ఉదయ్ కుమార్ రెడ్డిల ను సీబీఐ అధికారులు తిరిగి చంచల్ గూడ జైలు కు తరలించారు.

కాగా.. జూన్ 30లోపు వివేకా హత్య కేసు దర్యాప్తును ముగించాలని సీబీఐ ను సుప్రీంకోర్టు ఆదేశించిన విషయం తెలిసిందే. మరోవైపు సీబీఐ కోర్టు కూడా ఈ కేసు విచారణ ను ఈనెల 30కి వాయిదా వేసిన నేపథ్యంలో ఏం జరుగుతుందా అనేదాని పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. ఈ క్రమంలో జూన్ 30లోపు వైఎస్ వివేకా హత్య కేసు విచారణ తేలేలా కనిపించడం లేదు. దీంతో సీబీఐ మరోసారి సుప్రీంకోర్టు ను గడువు కోరే అవకాశం ఉందని తెలుస్తోంది.

కాగా వివేకా హత్య కేసు లో కడప ఎంపీ అవినాశ్ రెడ్డిని 8వ నిందితుడిగా సీబీఐ పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అవినాశ్ కు తెలంగాణ హైకోర్టు ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. హైకోర్టు ఆదేశాల మేరకు అవినాశ్ ప్రతీ శనివారం సీబీఐ ముందు విచారణకు హాజరవుతున్నారు.

ప్రతీ శనివారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు అవినాశ్ ను సీబీఐ అధికారులు విచారిస్తున్నారు. వివేకా హత్యకు సంబంధించి అనేక విషయాల ను ఎంపీని సీబీఐ ప్రశ్నించినట్లు తెలుస్తోంది. ముందస్తు బెయిల్ తర్వాత రెండు శనివారాలు సీబీఐ అవినాశ్ రెడ్డి ని విచారించింది.

# "టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం" లో 03 పిర్యాదులు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** జివిఎంసి పరిధిలో ఎనిమిది జోన్లలో ఉన్న పట్టణ ప్రణాళిక విభాగంలో పిర్యాదులు అధికంగా వస్తున్న నేపద్యంలో జివిఎంసి కమీషనర్ సి.ఎం.సాయికాంత్ వర్మ టౌన్ ప్లానింగ్ పిర్యాదుల కోసం ప్రతి శుక్రవారం ప్రత్యేకంగా "టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం" కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడంలో భాగంగా అధికంగా పట్టణ ప్రణాళిక విభాగపు ఆధ్వర్యంలో పట్టణ ప్రణాళిక అధికారి సునీత ఆధ్వర్యంలో "టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం" కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ ప్రణాళిక అధికారి మాట్లాడుతూ టౌన్ ప్లానింగ్ ఓపెన్ ఫోరం కార్యక్రమంలో రెండవ జోన్ కు (01), నాలుగవ జోన్ కు (01), 5వ జోన్ కు (01), ఫిర్యాదులు అందాయని తెలిపారు. అందిన ఫిర్యాదులను కమిషనర్ సూచనల మేరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో ఉన్నటువంటి ఎనిమిది జోన్లలో ఎలాంటి అనధికార నిర్మాణాలు జరుగుతున్నా, నిబంధనలు ఉల్లంఘించి భవనాలు నిర్మించినా, భవన నిర్మాణ వ్యర్థాలపై, టౌన్ ప్లానింగ్ విభాగంపై ఎలాంటి పిర్యాదుల గురించి తెలియజేయాలన్నా, జివిఎంసిలో ఉన్న టోల్ ఫ్రీ ఫోన్ నంబర్: 1800 4250 0009కు ఫోన్ చేసి నేరుగా తమ సమస్యను తెలియజేయవచ్చు మరియు జివిఎంసి టౌన్ ప్లానింగ్ విభాగం వారు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన "వాట్స్యాప్ నంబర్: 81878 97569"కు వారి యొక్క మొబైల్ నుండి తమ పిర్యాదులను పూర్తి వివరములతో అనగా పేరు, డోర్ నెంబర్, వార్డ్ నెంబర్, చిరునామా మరియు సమస్య యొక్క వివరములను వాట్స్యాప్ పంపిన యెడల వాటిని సంబందిత జోన్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ ద్వారా పై అధికారులకు నివేదించి, ఆ సమస్య పై సత్వర చర్యలు చేపడతామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో డి.సి.పి. పద్మజ, నరేంద్ర రెడ్డి, ఎ.సి.పి. లు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్
ప్రతులకు, ప్రకటనలకు
సెల్: 9393949345
8247526179

# నేడు జగనన్న ఆణిముత్యాలకు సన్మానం : బొత్స



**విజయనగరం:** మట్టిలో మాణిక్యాలను వెలుగుతీసి, వారికి ప్రోత్సాహాన్ని అందించడం, ప్రభుత్వ విద్యాసంస్థల్లో ఫలితాలను మరింత మెరుగుపర్చడమే లక్ష్యాలుగా రూపొందించిన జగనన్న ఆణిముత్యాలు కార్యక్రమం శనివారం జిల్లా స్థాయిలో జరగనుంది. విజయనగరం పట్టణంలోని కస్పా మున్సిపల్ ఉన్నత పాఠశాలలో ఉదయం 10 గంటలకు జరిగే ఈ కార్యక్రమానికి, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ ముఖ్య అతిధిగా హాజరై, విద్యార్థులను సన్మానించనున్నారు. మొత్తం 32 మంది పదోతరగతి విద్యార్థులు, 20 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు మంత్రి చేతులమీదుగా సన్మానం పొందనున్నారు.

విద్యారంగంలో విప్లవాత్మక సంస్కరణలను ప్రవేశపెట్టడం ద్వారా, ఇప్పటికే రాష్ట్రప్రభుత్వం సమూల మార్పులను తీసుకువచ్చింది. ఒకవైపు మౌలిక సదుపాయాలను మెరుగుపరుస్తూనే, విద్యార్థుల సంక్షేమ కోసం మరెన్నో కార్యక్రమాలను అమలు చేస్తోంది. జగనన్న అమ్మ ఒడి, మనబడి నాడు-నేడు, జగనన్న విద్యాకానుక, జగనన్న గోరుముద్ద, డిజిటల్ తరగతులు, ఆంగ్ల మాధ్యమ బోధన, ట్యాబ్‌ల పంపిణీ తదితర పథకాలు, కార్యక్రమాలు మచ్చుతునకలుగా చెప్పవచ్చు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో ప్రతిభ కలిగిన విద్యార్థులను మరింత ప్రోత్సహించడానికి, జగనన్న ఆణిముత్యాలు పేరుతో తాజాగా మరో వినూత్న కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది మన ప్రభుత్వం. దీనిలో భాగంగా పాఠశాల స్థాయిలో, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్రస్థాయిలో పదోతరగతి, ఇంటర్‌లో అత్యధిక మార్కులను సాధించిన వారిని సన్మానించి, వారికి నగదు ప్రోత్సాహకం, మెడల్, మెరిట్ సర్టిఫికేట్లను అందిస్తున్నారు. కేవలం విద్యార్థులనే కాకుండా వారి తల్లితండ్రులను, చదువు చెప్పిన గురువులను సైతం గౌరవించడం ఈ కార్యక్రమంలో ప్రత్యేకం. ఈ విధంగా ఇప్పటికే పాఠశాల, నియోజకవర్గ స్థాయి సన్మాన కార్యక్రమాలు దాదాపు పూర్తి అయ్యాయి.

జిల్లా పరిషత్, ప్రభుత్వ, మున్సిపల్ పాఠశాలలు, గురుకులాలు, జ్యోతిభా పూలే పాఠశాలలు, కెజిబివిలు, మోడల్ స్కూళ్లు, బిసి, ఎస్‌సి, ఎస్‌టి సంక్షేమ పాఠశాలలు తదితర 8 ప్రభుత్వ యాజమాన్యాలకు చెందిన పాఠశాలలకు వేర్వేరుగా, అలాగే ఇంటర్‌మీడియట్‌లో ఎంపిసి, బైపిసి, సిఇసి తదితర గ్రూపుల వారీగా జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులను సాధించిన ముగ్గురు విద్యార్థులు చొప్పున, మొత్తం 52 మందిని ఈ జిల్లా స్థాయి పురస్కారాలకు ఎంపిక చేశారు. వీరికి ఒక పతకం, మెరిట్ సర్టిఫికేట్, పాఠశాలకు మెమోంటో, పాఠశాల హెచ్‌ఎంకు శాలువ, విద్యార్థుల తల్లితండ్రులకు శాలువ ఇవ్వబడుతుంది. పదోతరగతో జిల్లా స్థాయిలో అత్యధిక మార్కులను సాధించిన ముగ్గురు విద్యార్థులకు వరుసగా రూ.50,000, రూ.30,000, రూ.15,000 నగదు బహుమతిని అందజేస్తారు. అలాగే ఇంటర్‌లో జిల్లా స్థాయిలో ఎంపిసి, బైపిసి, హెచ్‌ఇసి, సిఇసిలేదాఎంఇసి గ్రూపుల్లో అత్యధిక మార్కులను సాధించిన ఒక్కో విద్యార్థిని గ్రూపుల వారీగా ఎంపిక చేసి, ఒక్కొక్కరికీ రూ.50,000 చొప్పున నగదు పురస్కారాన్ని అందజేయడం జరుగుతుంది.

# జివిఎంసి కమిషనర్‌ను కలిసిన జెమ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ కమిషనర్ సి.ఎం. సాయికాంత్ వర్మను శుక్రవారం జివిఎంసి ప్రధాన కార్యాలయంలోని ఆయన చాంబర్లో గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ ఆఫ్ మినిస్ట్రియల్ సర్వీసెస్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు కలిసి ఉద్యోగుల సమస్యలను లిఖితపూర్వకంగా కమిషనర్ కు అందించారు. ముఖ్యంగా గ్రేటర్ మున్సిపల్ కార్పొరేషన్ మినిస్ట్రియల్ సర్వీస్ రూల్స్ జీవో నెంబర్ 40 ఉద్యోగులందరికీ ప్రతి బంధంగా ఉన్నందున దానిని సవరణ కోరుతూ ప్రభుత్వాల నుండి నివేదికను తెప్పించేందుకు కృషి చేయాలని, జివిఎంసిలో ఉన్న అసిస్టెంట్ కమిషనర్ పోస్టులు పునర్ధరణ చేయాలని, జోనల్ వారీగా ఉన్న అసిస్టెంట్ కమిషనర్ పోస్టులను భర్తీ చేసేందుకు చొరవ తీసుకోవాలని, అలాగే రెవిన్యూ టాక్స్ అసెస్మెంట్ సంఖ్యాపరంగా అవసరాన్ని బట్టి రెవిన్యూ అధికారి హోదాలో పదోన్నతికి కల్పించేందుకు చర్య తీసుకోవాలని, చాలా కాలంగా ఖాళీగా ఉన్న టైపిస్టు, స్టెనో టైపిస్టు హోదాలను జూనియర్ సీనియర్ అసిస్టెంట్ హోదాలకు బదిలీ చేసినట్లయితే మినిస్ట్రియల్ పోస్టులు పెరుగుతాయని, జోనల్ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళ ఉద్యోగులకు మరుగుదొడ్లకు ఇబ్బంది ఉందని అందుకు మరుగుదొడ్లను ఆధునికరించాలని, ప్రస్తుతం ఉన్న పదోన్నతి ఫైల్స్ ను నిబంధనకు లోబడి ఆమోదించాలని, ఖాళీగా ఉన్న మినిస్ట్రీయల్ పోస్టులలో రోస్టర్ అనుసరించి నాలుగో తరగతి ఉద్యోగులతో భర్తీ చేయాలని, జెమ్స్ అసోసియేషన్ భవనంనకు కంప్యూటర్ ఫర్నిచర్ ఏర్పాటుతోపాటు మూతబడిన జివిఎంసి క్యాంటీన్ పునర్దించాలని జెమ్స్ ప్రధాన కార్యదర్శి ఎ.అప్పలరాజు, సభ్యులు ఎ.అప్పలనాయుడు, వి.సన్యాసిరావులతో పాటు ఇతర సభ్యులు కమిషనర్ కు వినతిపూర్వకంగా అందించారు. అనంతరం కమీషనర్ మాట్లాడుతూ జెమ్స్ అసోసియేషన్ సభ్యుల సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

# నెహ్రూ మెమోరియల్ మ్యూజియంను ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీగా మార్పు

**విజయవాడ, (పీఐబీ):** నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ పేరును ప్రైమ్ మినిస్టర్స్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీగా మార్చుతూ నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ ప్రత్యేక సర్వసభ్య సమావేశం తీర్మానం ఆమోదించింది. సొసైటీ ఉపాధ్యక్షుడుగా వ్యవహరిస్తున్న రక్షణ మంత్రి శ్రీ రాజ్‌నాథ్ సింగ్ ఈ ప్రత్యేక సమావేశానికి అధ్యక్షత వహించారు. న్యూ ఢిల్లీలోని తీన్ మూర్తి ప్రాంగణంలో భారతదేశ ప్రధాన మంత్రులుగా పనిచేసిన వారి పేరిట ఒక మ్యూజియం ఏర్పాటు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 2016లో ప్రతిపాదించారు.

25-11-2016 న జరిగిన నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ 162 వ సమావేశంలో తీన్ మూర్తి ఎస్టేట్‌లో ప్రధాన మంత్రుల మ్యూజియం నిర్మాణం చేపట్టడానికి ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి సంగ్రహాలయం పేరిట నిర్మించిన మ్యూజియంను దర్శించడానికి ప్రజలకు 2022 ఏప్రిల్ 21 నుంచి అనుమతి ఇస్తున్నారు.

ప్రస్తుతం చేపడుతున్న కార్యక్రమాలకు అనుగుణంగా మ్యూజియం పేరు ఉండాలని నెహ్రూ మెమోరియల్ మ్యూజియం అండ్ లైబ్రరీ సొసైటీ కార్యవర్గం అభిప్రాయపడింది. స్వతంత్ర భారతదేశంలో ప్రజాస్వామ్యం విలువల పరిరక్షణ కోసం సాగిన కృషి, దేశాభివృద్ధికి ప్రధానమంత్రిగా పనిచేసిన వారు అందించిన సహకారాన్ని గుర్తు చేసే విధంగా సంగ్రహాలయ రూపుదిద్దుకుంది. పూర్తిగా నవీకరించబడిన మ్యూజియం కొత్తగా నిర్మించిన భవనం లో పనిచేస్తుంది. శ్రీ జవహర్‌లాల్ నెహ్రూ జీవితం , దేశాభివృద్ధికి నెహ్రు అందించిన సహకారంపై సాంకేతికంగా అధునాతన ప్రదర్శనలతో ఇప్పుడు మ్యూజియంలో ప్రదర్శిస్తున్నారు. దేశ ప్రధాన మంత్రులుగా పనిచేసిన ప్రతి ఒక్కరూ దేశాభివృద్ధికి తమ వంతు సహకారం అందించారు. మన ప్రధానులు వివిధ సవాళ్లను ఎదుర్కొని దేశాన్ని ఈ విధంగా అభివృద్ధి పథంలో నడిపించారు అనే అంశాలు మ్యూజియం ద్వారా ప్రతి ఒక్కరికి అవగాహన కల్పిస్తాయి. ప్రధాన మంత్రులందరినీ గుర్తించి గౌరవించే విధంగా ఏర్పాటైన మ్యూజియం సందర్శకులకు ప్రజాస్వామ్య విలువల పట్ల గౌరవం కల్పిస్తుంది.

ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ చైర్మన్ నృపేంద్ర మిశ్రా పేరు మార్చాల్సిన అవసరాన్ని వివరించారు. ప్రధాన మంత్రుల మ్యూజియం ప్రజాస్వామ్య విలువలకు దేశం కట్టుబడి ఉందని తెలియజేస్తుందని అన్నారు.

సొసైటీ ఉపాధ్యక్షుడు, రక్షణ శాఖ మంత్రి, రాజ్‌నాథ్ సింగ్ పేరు మార్పు ప్రతిపాదనను స్వాగతించారు. జవహర్‌లాల్ నెహ్రూ నుంచి నరేంద్ర మోదీ వరకు దేశాభివృద్ధికి ప్రధాన మిత్రులందరి సహకారం వారి ప్రతిస్పందనలను మ్యూజియం ప్రదర్శిస్తుంది అని అన్నారు. వివిధ సవాళ్లు ఎదుర్కొని ప్రతి ఒక్క ప్రధాని దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించారని శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అన్నారు. ప్రధానమంత్రిని ఒక వ్యవస్థగా శ్రీ రాజ్‌నాథ్ సింగ్ అభివర్ణించారు. వివిధ ప్రధాన మంత్రుల ప్రయాణాన్ని ఇంద్రధనస్సు తో పోల్చిన మంత్రి ఇంద్రధనస్సు అందాన్ని రంగులు ఎక్కువ చేస్తాయన్నారు. కొత్త పేరుతో మ్యూజియం దేశ ప్రధాన మంత్రులందరికీ గౌరవం కల్పిస్తుందన్నారు.

# జి20 వ్యవసాయమంత్రుల సమావేశం సందర్భం లో ప్రధాన మంత్రి వీడియో మాధ్యం ద్వారా ఇచ్చిన సందేశంపాఠం

**విజయవాడ, (పీఐబీ):** మీ అందరినీ భారతదేశాని కి ఆహ్వానిస్తున్నాను. వ్యవసాయం అనేది మానవ నాగరకత లో కేంద్ర స్థానం లో ఉంది. ఈ కారణం గా, వ్యవసాయ మంత్రులు గా, పని ఆర్థిక వ్యవస్థ లో ఒక రంగాన్ని నిర్వహించడం ఒక్కటే కాక, మానవాళి యొక్క భవిష్యత్తు కోసం పాటుపడవలసినటువంటి ఒక పెద్ద బాధ్యత మీ మీద ఉంది. ప్రపంచం స్థాయి లో, వ్యవసాయం 2.5 బిలియన్ కు పైగా ప్రజల కు బ్రతుకుదెరువు ను అందిస్తున్నది. అంతగా అభివృద్ధి చెందని ప్రపంచ దేశాల (గ్లోబల్ సౌథ్) లో, వ్యవసాయం జిడిపి లో దాదాపు గా 30 శాతం తోడ్పాటు ను అందిస్తోందిబీ మరి 60 శాతాని కి పైచిలుకు ఉద్యోగాలు ఈ రంగం పైన ఆధారపడి ఉన్నాయి. ప్రస్తుతం ఈ రంగం అనేకమైన సవాళ్ళ ను ఎదుర్కొంటోంది. మహమ్మారి వల్ల ఏర్పడిన సరఫరా వ్యవస్థ తాలూకు అంతరాయాలు భౌగోళిక ఉద్రిక్తత ల మరియు రాజకీయ ఉద్రిక్తతల ప్రభావం తో ఇంకా దిగజారిపోయాయి. జలవాయు పరివర్తన, వాతావరణం లో తీవ్ర ఒడుదొడుకుల ను తరచు గా కలిగిస్తున్నది. ఈ సవాళ్ళు గ్లోబల్ సౌథ్ దేశాల లో మరింత గా ఉంటున్నాయి.

ఈ విధంగా అన్నింటి కంటే మహత్వపూర్ణం అయినటువంటి రంగంలో భారతదేశం ఏమి చేస్తున్నదీ మీకు నేను వెల్లడి చేయదలచుకున్నాను. మేం 'మళ్ళీ మూలాల్లోకి' (బేక్ టు బేసిక్స్) , అలాగే 'రాబోయే కాలం లోకి అడుగులు వేయడం (మార్చ్ టు ఫ్యూచర్).. ఈ రెండు విధానాల ను కలబోసినటువంటి విధానాన్ని అనుసరిస్తున్నాం. మేం ప్రాకృతిక వ్యవసాయాన్ని ప్రోత్సహించడం తో పాటు సాంకేతిక విజ్ఞానం అండదండల తో సేద్యాని కి కూడాను ప్రాధాన్యాన్ని ఇస్తున్నాం. భారతదేశం నలుమూలలా రైతులు ప్రస్తుతం ప్రాకృతిక వ్యవసాయాన్ని అక్కున చేర్చుకొంటున్నారు. వారు కృత్రిమ ఎరువుల ను గాని, లేదా పురుగు మందుల ను గాని వాడటం లేదు. వారు భూ మాత కు నవ జవసత్వాల ను అందించడంపైన, భూమి స్వస్థత ను పరిరక్షించడం పైన, 'ఒక్కొక్క నీటి చుక్క కు మరింత ఎక్కువ పంట' ను ఉత్పత్తి చేయడం పైన మరియు సేంద్రియ ఎరువుల ను వినియోగించడం, ఇంకా సస్య రక్షణ పద్ధతుల వైపు మొగ్గు చూపడం పైన శ్రద్ధ ను తీసుకొంటున్నారు. అదే కాలం లో, మా రైతులు ఫలసాయాన్ని పెంపొందింప చేయడం కోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని విరివి గా ఉపయోగిస్తున్నారు. వారు వారి వ్యవసాయ క్షేత్రాల లో సౌర శక్తి ని ఉత్పత్తి చేసుకొంటూ, దానిని వినియోగం లోకి తీసుకు వస్తున్నారు. పంటల ఎంపిక లో గరిష్ఠ ప్రయోజనాల ను అందుకోవడం కోసం సాయిల్ హెల్థ్ కార్డుల ను ఉపయోగించుకొంటున్నారు. అంతేకాక, పోష్టిక పదార్థాల ను పొలం లో చల్లేందుకు మరియు వారి యొక్క పంటల స్థితి ని పర్యవేక్షించేందుకు డ్రోన్ లను వినియోగిస్తున్నారు. ఈ "మిశ్రిత దృష్టికోణం" వ్యవసాయం లో ఎన్నో సమస్యల ను పరిష్కరించుకోవడాని కి అన్నింటి కంటే మంచి పద్ధతి గా ఉంది అని నేను నమ్ముతున్నాను.

మీకు తెలుసును.. 2023 వ సంవత్సరాన్ని 'చిరుధాన్యాల అంతర్జాతీయ సంవత్సరం' గా జరుపుకొంటున్నాం అన్న సంగతి. హైదరాబాద్ లో చిరుధాన్యాల తో వండిన అనేక భోజ్య పదార్థాల ను మీకు మీ ఆహారపు పళ్లెం లో వడ్డించే విషయాన్ని గమనించ గలరు. వాటిలో చాలా భోజ్య పదార్థాల ను చిరుధాన్యాల తో లేదా భారతదేశం లో మేం వాటి ని వ్యవహరించే 'శ్రీ అన్నం' తో తయారు చేసినవే ఉంటాయన్న మాట. ఈ మహా తినుబండారాలు సేవించడానికి ఆరోగ్యదాయకం గా ఉండడం ఒక్కటే కాకుండా అవి తక్కువ నీటి ని తీసుకొంటూ, తక్కువ ఎరువుల తో సరిపెట్టుకొంటూ, అధిక భాగం కీటక నాశనుల ను తట్టుకొంటూ మా రైతుల ఆదాయాల ను అధికం చేయడం లో సాయపడతాయి. వాస్తవానికి చిరుధాన్యాలు అనేవి ఒక క్రొత్త విషయం ఏమీ కాదు, వేల కొద్దీ సంవత్సరాల కు పూర్వం నుండే వాటి ని సాగు చేస్తున్నారు. అయితే, బజారులు మరియు విక్రయ విధానం మన ఎంపికల ను ప్రభావితం చేశాయి. అది కూడా ఎంతలా అంటే మనం సాంప్రదాయికం గా పండిస్తూ వచ్చిన ఆహార పంటల యొక్క విలువ ను మరచిపోయేటంత గా. రండి, 'శ్రీ అన్నం' చిరుధాన్యాల ను మనకు నచ్చిన ఆహారం గా స్వీకరించుదాం. మా స్వీయ నిబద్ధత లో భాగం గా, భారతదేశం ఒక ఇన్స్ టిట్యూట్ ఆఫ్ మిలెట్ రిసర్చ్ ను ఏర్పాటు చేస్తున్నది. చిరుధాన్యాల లో అత్యుత్తమ అభ్యాసాల ను పరిశోధన ను మరియు సాంకేతికతల ను పరస్పరం వెల్లడి చేసుకోవడం కోసం ఈ సంస్థ ను ఒక ఉత్కృష్టత కేంద్రం గా తీర్చిదిద్దడం జరుగుతున్నది.

ప్రపంచంలో ఆహార భద్రత లక్ష్యాన్ని సాధించడం కోసం సామూహిక కార్యాచరణ ను ఏ విధం గా చేపట్టాలో అనే అంశం పై సంప్రదింపు లను జరపవలసిందంటూ మీకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను. చిరకాలం నిలచి ఉండేటటువంటి మరియు సమ్మిళిత ఖాద్య వ్యవస్థల ను నిర్మించడాని కి సన్నకారు రైతుల ప్రయోజనాల పై దృష్టి ని కేంద్రీకరించే పద్ధతుల ను మనం కనుగొని తీరాలి. ప్రపంచం లో ఎరువుల సరఫరా వ్యవస్థ ను బలోపేతం ఎలా చేయవచ్చో మనం తప్పక వెదకాలి. అదే కాలం లో, నేల లో సారం, పంట యొక్క చేవ మరియు దిగుబడి మెరుగైనవి గా ఉండేటట్లు గా తగిన వ్యావసాయిక అభ్యాసాల ను సైతం మనం ఆచరించవలసివుంది. పున:పోషణ ప్రధానమైనటువంటి వ్యవసాయం తాలూకు ప్రత్యామ్నాయ మార్గాల ను కనుగొనడాని కి మనకు అవసరమైన ప్రేరణ ను ప్రపంచం లోని వేరు వేరు ప్రాంతాల లో సాంప్రదాయిక అభ్యాసాలు అందించే అవకాశం ఉంది. నూతన ఆవిష్కరణ లు మరియు డిజిటల్ టెక్నాలజీ ల ద్వారా మనం మన రైతుల కు సాధికారిత ను కల్పించవలసిన అవసరం ఉంది. అంతేకాదు, అంతగా అభివృద్ధి చెందనటువంటి దేశాల లో చిన్న రైతుల కోసం మరియు సన్నకారు రైతుల కోసం తక్కువ ఖర్చు కు అందుబాటులోకి వచ్చే పరిష్కారాల ను సైతం మనం రూపొందించాలి. వ్యవసాయపరమైనటువంటి దుబారా ను మరియు ఆహార వ్యర్థాల దుర్వినియోగాన్ని తగ్గించవలసిన మరియు తక్షణ కర్తవ్యం కూడా ఉంది. చెత్త నుండి సంపద ను తయారు చేయడం పై పెట్టుబడుల ను కూడా పెట్టవలసివుంది.

'ఒక ధరణి' కి స్వస్థత ను ప్రసాదించడం, 'ఒకే కుటుంబం' లో సద్భావన ను నెలకొల్పడం, 'ఒక భవిష్యత్తు' కోసం ఆశ ను రేకెత్తించడం వంటివి వ్యవసాయ రంగం లో భారతదేశం యొక్క జి20 ప్రాథాన్యాల లో భాగం గా ఉన్నాయి. మీరు రెండు నిర్దిష్ట ఫలితాల సాధన కై శ్రమిస్తున్నారు అని తెలుసుకొని నేను సంతోషిస్తున్నాను. అవి ఏమేమిటి అంటే వాటిలో "దక్కన్ హై లెవల్ ప్రిన్సిపల్స్ ఆన్ ఫూడ్ సెక్యూరిటీ ఎండ్ న్యూట్రిశన్"బీ అలాగే చిరుధాన్యాలు, ఇంకా ఇతర తిండి గింజల కు సంబంధించి "మహర్షి" కార్యక్రమం అనేవే. ఈ రెండు కార్యక్రమాల కు అందించే సమర్థన సమ్మిళితమైనటువంటి, చిరకాలం మనుగడ లో ఉండేటటువంటి మరియు ఆటు పోటుల కు తట్టుకొని నిలబడగలిగేటటువంటి వ్యవసాయాని కి అండ ను ఇవ్వడమే అవుతుంది. మీ యొక్క చర్చోపచర్చలు సఫలం అవ్వాలి అని నేను కోరుకొంటున్నాను.

# 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరు జాబితాలో నమోదు చేయాలి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ పకడ్బందిగా జాబితా రుపొందించాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి ముకేశ్ కుమార్ మీనా అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఓటరు జాబితా రూపకల్పన, చేరికలు , తొలగింపు, ఎన్నికల జాబితా స్వచ్ఛీకరణ, యువ ఓటర్ల నమోదు , జెండర్ రేషియో , ఈపి రేషియో, ట్రాన్సజెండర్స్ , నిరాశ్రయ ప్రజలను ఓటర్లుగా నమోదు , ఎన్నికల ఫిర్యాదులు తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లతో అయన వీడియో కాన్ఫరెన్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చోటు కల్పిస్తూ పకడ్బందిగా జాబితా రుపొందించుటకు ప్రణాళిక చేయాలని అధికారులను ఆదేశించారు. క్లెయిమ్స్ , అభ్యంతరాలు ఉంటె వెబ్సైటు లో ప్రదర్శన చేయాలని పేర్కొన్నారు. ప్రతి సోమవారం రాజకీయ పార్టీల నుండి అభ్యంతరాలు ఉంటె తీసుకోవాలన్నారు. ఓటర్ల పూర్తి జాబితా పబ్లికేషన్ చేసేముందు సంబంధిత బీఎల్వోలు వ్యక్తిగతంగా పరిశీలించి పోలింగ్ స్టేషన్ లో ప్రదర్శించాలని తెలిపారు. ఒకటికి మించి ఓటర్లుగా నమోదు కాబడి ఉంటె తనిఖీ చేసి, ఫారం 7 ద్వారా ఒక చోట మాత్రమే ఉండేటట్లు చూడాలన్నారు. ఒక ఇంటిలో 10 మందికి మించి ఓటర్లు ఉంటె అటువంటి జాబితాల్ని పరిశీలించాలని చెప్పారు. అదేవిదంగా 100 సంవత్సరాలు దాటి వయస్సు కలిగిన ఓటర్ల జాబితా స్వయంగా చూడాలని కలెక్టర్లను ఆదేశించారు. నిరాశ్రయులు , ట్రాన్సజెండర్స్ ను ఓటర్లు గా నమోదు చేయుటకు అవగాహన కల్పించాలని అన్నారు. ఓటరు నమోదుకు సంబంధించి ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం వారిగా ప్రత్యేక కార్యక్రమాలు రుపొందించి అమలు చేయాలని సూచించారు. ఓటు ప్రాముఖ్యతను వివరిస్తూ జిల్లా వ్యా ప్తంగా స్వీప్ కార్యక్రమాల ను పెద్ద ఎత్తున చేపట్టాలని ఆయన సూచించారు. ఓటర్ల జాబితాలో ఉన్న లాజికల్ పొరపాట్లు, డెమోగ్రాఫికల్ పొరపాట్లను పూర్తి స్థాయిలో సవరించాలని అధికారులను ఆదేశించారు.

జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున జిల్లాలో ఓటరు జాబితా రూపకల్పన, చేరికలు , తొలగింపు, ఎన్నికల జాబితా స్వచ్ఛీకరణ, యువ ఓటర్ల నమోదు , జెండర్ రేషియో , ఈపి రేషియో, ట్రాన్సజెండర్స్ , నిరాశ్రయ ప్రజలను ఓటర్లుగా నమోదు , ఎన్నికల ఫిర్యాదులు తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రెసెంటేషన్ ద్వారా సీఈవోకు వివరించారు. కొత్త ఓటర్ల నమోదు పై అన్ని వర్గాల ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు. స్వచ్ఛమైన ఎన్నికల జాబితా రూపకల్పనకు ఎన్నికల కమిషన్ సూచనలు , సలహాలు ఎప్పటికప్పుడు పాటిస్తూ, అమలు చేస్తున్నట్లు తెలిపారు.

ఈ వీడియో కాన్ఫరెన్సులో జిల్లా నుండి జిల్లా కలెక్టర్ డా ఎ మల్లికార్జున, జీవీఎంసి కమీషనర్ సాయి కాంత్ వర్మ, డిఆర్వో శ్రీనివాసమూర్తి , ఆర్డీఓలు హుస్సేన్ సాహెబ్ , భాస్కర్ రెడ్డి , తహశీల్దార్లు, ఎలక్షన్ సెల్ సిబ్బంది , సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన నగర మేయర్



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు పార్కులను అభివృద్ధి చేస్తున్నట్లు నగర మేయర్ గొలగాని హరి వెంకట్ కుమారి పేర్కొన్నారు. శుక్రవారం ఆమె 8వ జోన్ 95 వ వార్డు పరిధిలోని సుజాతనగర్‌లో పబ్లిక్ పార్క్ ఆధునీకరణ పనులకు పెందుర్తి శాసనసభ్యులు అన్నమరెడ్డి అదీప్ రాజ్, వార్డ్ కార్పొరేటర్ ముమ్మన దేముడుతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించేందుకు వార్డులో పార్కుల అభివృద్ధికి ఎంతో కృషి చేయడం జరుగుతుందని, అందులో భాగంగా జీవీఎంసీ జనరల్ నిధుల నుండి రూ. 82.20 లక్షల వ్యయంతో పబ్లిక్ పార్క్ ను అభివృద్ధి పరిచేందుకు శంకుస్థాపన చేస్తామన్నారు. పిల్లలు యువకులు వృద్ధులు అందరికీ ఉపయోగపడే విధంగా వాకింగ్ ట్రాక్, పిల్లల ఆడుకునేందుకు సామగ్రి, జిమ్, షటిల్ కోర్ట్, మరుగుదొడ్లు, వాచ్మెన్ గది లాంటి మౌలిక వసతులు పార్కులో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. కాలుష్య నియంత్రణకు పార్కులు ఎంతో ఉపయోగపడతాయని ప్రతి వార్డులో ఇటువంటి పార్కులను అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు.

అనంతరం పెందుర్తి శాసనసభ్యులు మాట్లాడుతూ విశాఖ నగరంలోని పెందుర్తి నియోజకవర్గం లో జీవీఎంసీ నిధులతో ఎన్నో సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని రాష్ట్ర ముఖ్యమంత్రి సారథ్యంలో ఎమ్మెల్యే నిధులతో పెందుర్తి నియోజకవర్గాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమీషనర్ మల్లయ్యనాయుడు తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేయకుండా చర్యలు తీసుకోండి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు వేయకుండా చర్యలు చేపట్టాలని జివిఎంసి కమిషనర్ సి.ఎం. సాయికాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. శుక్రవారం అయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సిందియా, మల్కాపురం, శ్రీహరిపురం, గాజువాక తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ బహిరంగ ప్రదేశాలలో వ్యర్థాలు అధికంగా వేస్తున్నారని వాటిని వెంటనే తరలించాలని అధికారులను ఆదేశించారు. సిందియా, మల్కాపురం ప్రధాన రహదారిలోని పైపులైన్ల కొరకు తీసిన గోతులను వెంటనే పూడ్చాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మల్కాపురం, శ్రీహరిపురం పరిసర ప్రాంతాలలో పారిశుధ్యం పనులు సరిగా నిర్వహించడం లేదని, చెత్త పోగులు అధికంగా కనిపిస్తున్నాయని వాటిని వెంటనే తొలగించాలని శానిటరీ ఇన్స్పెక్టర్ అధికారులను ఆదేశించారు. 60వ వార్డు ఉడా కాలనీ ఎం.ఐ.జి. గ్రౌండ్ ను పరిశీలించి గ్రౌండ్ ఆధునీకరణ పనులు వెంటనే చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఉడా కాలనీలోని పార్కులో ఇళ్లలోని చెత్త వేస్తున్నారని చెత్త వేయకుండా చర్యలు చేపట్టడంతోపాటు స్థానిక ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఆ ప్రాంతంలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమీషనర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బొట్టు బిళ్ళలతో గాంధీ చిత్రపటం



**కాకినాడ, (విశాఖ సమాచారమ్):** బిక్కవోలు మండలం, బలభద్రపురం గ్రామంలో ఉంటున్న "కట్టా శ్రావ్య" తండ్రి కట్టా రాజు ... గాంధీ చిత్రపటాన్ని రంగురంగుల "బొట్టు బిళ్ళలతో" తయారు చేయడం జరిగింది. 4.5x4.0 అడుగుల పొడవు వెడల్పులతో ఈ పటాన్ని తయారు చేయడానికి 63300 బొట్టు బిళ్ళలను ఉపయోగించినట్లు తెలిపారు.

దీన్ని తయారుచేయడానికి ఏడురోజుల సమయం పట్టినట్లు తెలియజేసారు. దీనిని కాకినాడ జిల్లా కలెక్టర్ డా. కృతికా శుక్లా వారికి గురువారం అభిమానపూర్వకంగా అందజేయడం జరిగింది.

ఈ చిత్రపటానికి "తెలుగు బుక్ అఫ్ రికార్డ్స్" "దార్ల బుక్ అఫ్ రికార్డ్స్" "మేజిక్ బుక్ అఫ్ రికార్డ్స్ " అక్సిజన్ బుక్ అఫ్ రికార్డ్స్" "ఎక్స్ ఫ్యాక్టరీ బుక్ అఫ్ రికార్డ్స్" మరియు ఇతర సంస్థల నుండి జ్ఞాపికలు సర్టిఫికెట్స్ వచ్చాయని తెలియజేసారు.

బి.యస్.సి కంప్యూటర్ సైన్స్ రెండవ సంవత్సరం చదువుతున్న తనకు ఆర్థికంగా దాతలు ప్రోత్సాహాన్ని ఇచ్చినట్లయితే ఇటువంటి మరిన్ని కళాఖండాలను తాను తయారు చేస్తానని ఈ సందర్భంగా తెలియజేశారు. భవిష్యత్తులో చిత్రకళా ఉపాధ్యాయినిగా రాణించాలని అన్నారు.

దీన్ని తయారు చేయడానికి చిత్రకళా ఉపాధ్యాయులు మొగిలిసీడి రాధాకృష్ణ, మందపల్లి సత్యానందం గార్లు ఎంతో సహాయ సహకారాలు అందించినట్లు తెలిపారు.

## ప్రతీ ఊరికి తారురోడ్డు : బొత్స



**విజయనగరం:** ప్రతీ ఊరికి తారురోడ్డును వేయడం ద్వారా, రహదారి సౌకర్యాలను మరింత మెరుగుపరుస్తున్నామని, రాష్ట్ర విద్యాశాఖామంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. ఆయన తన నియోజకవర్గంలో శుక్రవారం విస్తృత పర్యటన చేశారు. మెరకముడిదాం మండలం కొత్తకర్ర, సిరియాలపేట, కుంచుగుమడాం, సింగవరం, గరివిడి మండలం తోంద్రంగి, దువ్వాం, చింతపల్లి పేట, శేరీపేట, గుర్ల మండలం పెనుబర్తి గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లో ఇప్పటికే పూర్తయిన, నిర్మాణంలో ఉన్న బిటి రోడ్లను పరిశీలించారు. ఇతర అభివృద్ధి కార్యక్రమాలపై ఆరా తీశారు. పలు చోట్ల స్థానిక నాయకులతో, ప్రజలతో భేటీ అయ్యారు. వారి సమస్యలను తెలుసుకున్నారు. వారినుంచి వినతులు స్వీకరించారు. విద్యార్థులతో మాట్లాడి, విద్యాకానుక పంపిణీ, మధ్యాహ్న భోజన పథకంపై ఆరా తీశారు.

ఆయా గ్రామాల్లో మంత్రి బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ, తన నియోజకవర్గ పరిధిలో రహదారి సౌకర్యాన్ని మెరుగుపర్చేందుకు, మొత్తం 44 బిటి రోడ్లను నిర్మించడం జరుగుతోందని చెప్పారు. వీటిలో ఇప్పటికే 9 రోడ్ల నిర్మాణం పూర్తి అయ్యిందని, మిగిలినవి త్వరలో పూర్తి అవుతాయని చెప్పారు. దశలవారీగా ఈ రహదారులను ప్రారంభిస్తామని తెలిపారు. ప్రజలకు త్రాగునీటికి ఇబ్బంది కలగకుండా, జలజీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ కొళాయి సౌకర్యాన్ని కల్పిస్తున్నామని చెప్పారు. అవసరమైన చోట అదనంగా బోర్లును తవ్వించి, త్రాగునీటికి ఇబ్బంది రాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కొత్తకర్ర, కుంచుగుమడాం తదితర నాలుగు గ్రామాల ప్రజలకోసం అదనంగా మంచినీటి ట్యాంకు కట్టించి, కొత్తగా పైపులైన్లు వేసి నీటిని సరఫరా చేస్తామని చెప్పారు. అర్హత ఉన్న ప్రతీఒక్కరికీ పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాలను మంజూరు చేస్తామని చెప్పారు. ఆగస్టులో కొత్త పింఛన్లు మంజూరవుతాయని తెలిపారు. లో ఓల్టేజీ, డ్రైనేజీ తదితర సమస్యలను పరిష్కిస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

ఈ పర్యటనలో జెడ్‌పి ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు, ఆర్‌డిఓ ఎం.అప్పారావు, పంచాయితీరాజ్ ఎస్ఈ గుప్త, ఆయా మండలాల ఎంపిపిలు, జెడ్పిటిసిలు, తాశిల్దార్లు, ఎంపిడిఓలు, ఇంజనీరింగ్ అధికారులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

### పిఠాపురం కాలనీ సమాచారం

త్వరలో వెలువడనున్న పిఠాపురం కాలనీ సమాచారం ప్రత్యేక సంచికలో స్థానికంగా ఉన్న దుకాణదారులు, విద్యా సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, హోటళ్ళు, వైద్యులు, న్యాయవాదులు, ఆసుపత్రులు, పురోహితులు, దేవాలయాలు, సంగీత పాఠశాలలు తదితర వివరములు అందించబడతాయి. ఈ సమాచారం పూర్తిగా ఉచితంగా ప్రచురించబడుతుంది.

మీ సంస్థకు లేదా దుకాణానికి సంబంధించిన వివరములు నమోదు చేసుకునేందుకు వాట్సాప్ ద్వారా 7013785256 నెంబరుకు మీ వివరములు/విజిటింగ్ కార్డు పంపించండి. ఈ ప్రత్యేక సంచికలో ప్రకటనల కొరకు మరియు ప్రతీరోజు పత్రిక కొరకు సుధాకర్ సెల్: 7981904385, తులసీరామ్: సెల్: 8186030813 నెంబర్లకు సంప్రదించండి.

విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రిక,
9-3-16, పిఠాపురం కాలనీ, విశాఖపట్నం-530003
ఫోన్ : 9393949345

### పాఠకులకు హెచ్చరిక

విశాఖ సమాచారమ్ తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సెల్: 8186030813





క్లాసిఫైడ్స్, ప్రకటనల కొరకు సంప్రదించండి
8186030813, 7981904385

Plot For Sale
267 sq yrds vuda plot sale at Raviraj ventures baligattam kothavalasa 16000/- sq yrds slight negotiable.
Please Contact : 7729929555.

General, Bluestar and Vestar 3*, 5* and Inverter Technology ACs are available at project cost. Contact for bulk supply for hospitals, function halls, resorts, Hotels, PGs, Apartments, Villa projects for special price.
The Associate Services(Navimuki Group)
Ap&Ts. 1Ton Non-Inv
Price Starts from 28860/- onwards
whatsapp : 919948013444








VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96660 15921, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999, Vsp City : 8186030813.